పాపులర్ టాయ్‌లెట్ పౌడరు

మీ ముఖానికి మృదుత్వం, తేజస్సును చేకూర్చి సౌందర్యాభివృద్ధికి తోడ్పడుతుంది.

పాపులర్ టాయిలెట్ వర్క్స్,
40, రామకృష్ణన్ వీధి,
జి. టి., మద్రాసు.

Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

300034 Founder : K. NAGESWARA ROW

VOL. 31. THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY, 28-10-1944 No 169

నాగరిక నగరములలో ప్రఖ్యాతి పొందినది పారిస్ నగరమే!

నవీన ఉత్పత్తి: పాటిలేని కాంతి:

ఆభరణములకు అందమునకు వజ్రములలో శ్లాఘనీయమైనవి

పౌనుమార్కు

పారిస్ వజ్రమే

మేము ధరలు తగ్గించినాము. నేడే మా ధరల క్యాటలాగుకై వ్రాయుడు. తయారుచేయువారు:

T.S.తంగవేలుపిళ్లై & G.K.సుందరరాజన్

బిగ్‌బజారువీధి : : తిరుచినాపల్లి.

పసిఫిక్‌లో సోవియట్ ఆశయం

జపాన్‌పై రష్యా యుద్ధం ప్రకటిస్తుందా?

లండన్, అక్టోబరు 26: పెసిఫిక్ ప్రాంతములో స్టాలిను దెబ్బతీయుదా? ఈ ప్రశ్నకు సోవియటు ప్రభుత్వ కార్యస్థానమగు క్రెమెలిన్‌లో నుండినవారును, స్టాలిను కార్యవిధానము తమకు బాగుగా తెలియునని చెప్పువారును సమాధానమొసంగుచున్నారు. ఈ సంవత్సరములో యుద్ధమును పరిసమాప్తి గావింప రష్యా ప్రధాని కృతనిశ్చయుడైయున్నాడనియు, ఇట్లుచేయ మిత్రమండలివారికి శక్తికాను ర్థ్యములు కలవను గట్టి నమ్మకముతో ఆయన వున్నాడనియు వారు నిశ్చయముగా చెప్పుచున్నారు. సోవియటుయూనియను తనదృష్టిని ప్రాగ్దిశవైపుకు మరలింప సిద్ధపడుచున్నదని గతివారము వ్యాపించిన కదంతులకు అపరిమితమగు ఈ నమ్మకమే కారణమై యుండనోపు.

జపాను యెడల సోవియటు అవలంబించుచున్న విధానము కొన్నిమాసముల నుండి యుక్తాశ్యము దాల్చుచున్నది. కొన్ని రష్యాపత్రికలు టోకియోయందలి యుద్ధప్రియులను శూలములవంటి మాటలచే నొప్పించుచున్నవి. జపానువారి పరాజయమునందు సోవియటు రష్యాకు చాల ముఖ్యమైన ప్రసక్తి కలదు. ఎందువల్లనగా, ఆంగ్లేయులకును అమెరికనులకును వసిఫికులో కలుగు అఖండ విజయమువల్ల మిత్రమండలివారి బలము హెచ్చుటయు, జపానుబలము తగ్గుటయు సంభవించును. ఈ బలాధిక్యతవల్ల దూర ప్రాచ్యమునందు రష్యాస్థితిలో గొప్ప మార్పు కలుగును.

బహుశః జర్మనీ ఓడిపోవువరకు రష్యా వారితను దూరప్రాచ్య విధానమును బయటపెట్ట కూడదని ఉద్దేశించియుండి. కాని ఇప్పుడు అమెరికనులు ఫిలిప్పైను దీవులలో దిగిరి. వారి భూ, జలచరదళములు జపాను గుమ్మముపట్టనే యుద్ధప్రకటనలు సాగించుచున్నవి. ఆ రంగమునందలి పరివర్తనలు జపానువారికి సకటము కలిగించునంత శీఘ్రముగా జరగుచున్నవి. ఈ కారణములచేత మొదట అనుకొన్నదానికంటె ముందుగానే స్టాలిను పెసిఫిక్ ప్రాంతములో దెబ్బతీయవచ్చునని కొంతమంది పరిశీలకుల అభిప్రాయపడుచున్నారు. ఒ. ప్ర. వి.

విదేశాలలో సైనికసేవ

చర్చిల్ హెచ్చరిక

లండన్, అక్టోబరు 26: చర్చిలు ప్రధాని పార్లమెంటులో వచ్చిన ఒక ప్రశ్నకు సమాధానముగ సైన్యములను రద్దుచేసే విధానము ఈ సమావేశంలోనే కొంచెం ఆలస్యముగా చర్చింపవచ్చునని ఆశిస్తున్నానని చెప్పారు.

కన్సర్వేటివ్ సభ్యుడు క్వింటెన్ హాగ్ మరి 250 మంది సభ్యులూ, విదేశాలలో సైన్యంలో పనిచేసే కాలాన్ని మూడేండ్లకు తగ్గించే ఏర్పాటు త్వరలో చెయ్యవలెనని సూచించారు.

దానికి చర్చిలు ఈవిధంగా సమాధానం చెప్పాడు. ఈ విషయం ఒక తీర్మాన రూపంలో కాగితం మీద ఎక్కినందుకు చాలా విచారిస్తున్నాను. ఇప్పుడు ఇది మన యుద్ధయత్నానికి బాగా హాని కలిగించగలదని నా అభిప్రాయం. ఈ పని మీరు చెయ్యటానికి పూర్వం భాగ్యతగల్గి నమంత్రుల కొంచెం సంప్రదించివుంటే బాగుండేది. యుద్ధంలో మనమిప్పుడు మంచిపట్టులో వున్నాం. మీ తీర్మాన కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరలో అమలు చెయ్యాలని ప్రతివారూ అంగీకరిస్తారు. కాని ఈ సమయంలో సైన్యాలను రద్దుచెయ్యటం మొదలుపెడితే యుద్ధం దీర్ఘకాలం వడిపించవలసిన ప్రమాదం ఏర్పడక తప్పదు. మంచిపట్టుగా కథ నడవవలసిన ఈ సమయంలో మీరు చెప్పిన ప్రకారం చేస్తే మన యుద్ధయత్నం తప్పక దెబ్బతిని తీరుతుంది. ఈ తీర్మానంవల్ల సైనికులకు లేనిపోని ఆశలు గల్పించినట్లవుతుంది. అదువల్ల నామిత్రులు చాలమంది దీనితో సంబంధం పెట్టుకోరని అనుకుంటాను.

భారత అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ సమావేశము

న్యూఢిల్లీ, అక్టోబరు 25: రాబోవు భారత ఎసెంబ్లీ సమావేశములో ప్రతిపాదించుటకు నోటీసిచ్చిన వివిధబిల్లుల విషయమును తీర్మానముల విషయమునను, తమవైఖరి నిర్ణయించుటకు గానూ, భారత ఎసెంబ్లీ యందలి కాంగ్రెస్ పార్టీసభ ఈ నెల 31 వ తేదీన జరుగును.

కోర్టుపనిపై యిప్పుడు లాహోరులో నున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ భూలాభాయ్ దేశాయిగారు అక్టోబరు 30 తేదీ ఉదయము ఢిల్లీవచ్చెదరు.

38 మంది కాంగ్రెసుపార్టీ సభ్యులలో దాదాపు 30 మంది సభకు హాజరగుదురని తెలియుచున్నది. (యు ప్రె)

పసిఫిక్ యుద్ధ భవిష్యత్తును తేల్చే సంఘటన

ఫిలిప్పీన్స్‌యుద్ధప్రాధాన్యం

మొత్తం 22 జపాన్ నౌకలనష్టం

పెరల్‌హార్బర్, అక్టోబరు 26: ఫిలిప్పీన్ దీవుల సమీపంలో జరుగుతున్న పెద్ద నౌకాయుద్ధంలో ఇప్పటివరకు రెండు జపాన్ విమానవాహక నౌకలు, నాల్గు క్రూయిజర్లు ముంచబడినవనీ, బహుశా ఇంకా 2 యుద్ధ ఓడలు, మరొక పెద్దవిమానవాహక నౌక కూడా మునిగివుంటవనీ అడ్మిరల్ నిమిట్జ్ కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది. ఇవిగాక ఆరు శత్రు యుద్ధ ఓడలు, 3 భారీ క్రూయిజర్లు తీవ్రంగా దెబ్బతినడంకూడా సంభవించింది.

మిత్రనౌకలు ఏవిధమైన నష్టాన్నీ ఎదుర్కొనకుండానే శత్రునౌకలకు ఇంతి గట్టి దెబ్బతీసినవని కూడా నిమిట్జ్ కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది.

ఈ యుద్ధాన్ని గురించిన వార్తలు ఇంకా పూర్తిగా రాలేదనీ, శత్రునౌకలకు విశేషనష్టాలు ఫార్మోజా సమీపంలోనే సంభవించినవనీ నిమిట్జ్ తెలుపుతున్నాడు.

మునిగినవి నష్టపడినవి 22 జపాన్ నౌకలు

ఫార్మోజాదీవిదగ్గర, సిబుయాన్ సముద్రంలోనూ, సూలూసముద్రంలోనూ జరిగిన నౌకాయుద్ధాలలో ఉత్తమశ్రేణికి చెందిన జపాను నౌకలు మొత్తం 22 మునిగిపోవడం, నష్టపడడం జరిగిందని రాయిటర్ నౌకా విలేఖరి వ్రాస్తున్నాడు. యీ నష్టాల వివరాలు: ఫార్మోజాకు ఆగ్నేయంగానూ, సిబుయాన్ సముద్రంలోనూ ఒక పెద్ద జపాను విమానవాహక నౌక, తేలిక విమానవాహక నౌక, నాల్గు క్రూయిజర్లు, అనేక డిస్ట్రాయర్లు ముంచబడినవి.

రెండు యుద్ధఓడలు, మరొక పెద్ద విమానవాహకనౌక కూడా బహుశా మునిగిపోయివుంటవి; ఇంగాక, ఆరు యుద్ధ ఓడలు, మూడు భారీ క్రూయిజర్లు, అనేక డిస్ట్రాయర్లు, తీవ్రంగా నష్టపడినవి సూలూ సముద్రంలో రెండు యుద్ధఓడలు, ఒక భారీక్రూయిజర్, ఒక తేలిక క్రూయిజరు, నాల్గు డిస్ట్రాయర్లు మునిగిపోవడమో, తీవ్రంగా నష్టపడడమో జరిగింది.

మిత్రనష్టాలు

ఇకపోతే, అమెరికను బృందాలకు చెందినవి అనేక తేలికనౌకలు, రక్షణ విమాన వాహకనౌక "ప్రిన్సటన్" ముంచబడినవి. ఇంకా అనేక విమానవాహకనౌకలు, డిస్ట్రాయర్లు దెబ్బతిన్నవి.

మ్యూచుయల్ బ్రాడ్‌కాస్టింగ్ ప్రతినిధి గార్టన్ వాకర్ ఫిలిప్పీన్ దీవులనుంచి ఇలా ప్రకటిస్తున్నాడు: "జపాన్ నౌకల బలంతో వచ్చిన విమానవాహక నౌకలు తప్ప, మిగతా ప్రధాననౌకా మునిగిపోవడమో, దెబ్బతినడమో సంభవించిందని ఇక్కడి నౌకాశాఖ ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు."

జపాన్ నౌకలు ఒకానొక సమయంలో లేటీదీవికి 70 మైళ్ల సమీపంలోకి రాగలిగినవనీ, పసిఫిక్‌లో జరుగుతున్న నౌకాయుద్ధం ఇంకా పూర్తికాలేదనీ కూడా వాకర్ బ్రాడ్‌కాస్ట్ చేస్తున్నాడు.

అమెరికన్ విమానవాహక నౌకలు సాహసోపేతంగా పోరాడి ఉత్తరదిశన జపానునౌకలను తరిమివేసినవట. పసిఫిక్ యుద్ధ భవిష్యత్తు అంతా ఈ నౌకా సంఘర్షణపై ఆధారపడి వున్నదనీ, అమెరికన్ నౌకలకు ఇందులో విజయం చేకూరినట్లయితే, పసిఫిక్ యుద్ధ కాలపరిమితి ఒక సంవత్సరం తగ్గిపోతుందని లెక్క కట్టవచ్చుననీ ఈ లేడియో విలేఖరి అభిప్రాయపడుతున్నాడు.

జపాన్‌కు వున్న నౌకాబలమంతా ఈ యుద్ధంలో పాల్గొంటున్నదనీ, మధ్య ఫిలిప్పీన్ దీవుల దిశగా వస్తుండగా ఒక శత్రు నౌకాబలాన్ని వెనకకు తరిమివేయడమైనదనీ అడ్మిరల్ ఎర్నెస్టు కింగ్ ప్రకటిస్తున్నాడు.

బ్రిటిషు నౌకలు పాల్గొనబోతున్నవా?

పసిఫిక్ రంగంలో జరుగుతున్న బ్రహ్మాండమైన నౌకాయుద్ధం జపానుపై జరిగే యుద్ధభవిష్యత్తును చాలావరకు తేల్చగలదని అమెరికను మిలిటరీ పరిశీలకులు అభిప్రాయపడుతున్నట్లు న్యూయార్కు నుంచి రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ నౌకాయుద్ధంలో బ్రిటిషు నిలోబార్ నౌకాబలం కూడా అమెరికన్ నౌకలకు అండగా పాల్గొనవచ్చునని కొంతమంది ఊహిస్తున్నారట కూడా. జపాన్ నౌకాబలాలు ఏక్షణంలోనైనా ఉపసంహారం సాగించవచ్చు కాబట్టి మిత్ర నౌకలకు ఈ నౌకా యుద్ధంలో సంపూర్ణ విజయం చేకూరదని మరికొందరి అభిప్రాయం.

సింగపూర్‌నుంచి....

దక్షిణదిశనుంచి లేటీసింధుశాఖలోకి రావడానికి ప్రయత్నించిన జపాను నౌక

2 వ పేజీ చూడుడు

రష్యన్‌లకు ప్రజలందరు సహాయం చేయాలి

నార్వేరాజు హెచ్చరిక

"వ్యాసనేలు నార్వేలోనికి చొచ్చుకొని వస్తున్నాయి. మనకు ఉభయులకు శత్రువులైన జర్మనులను తరిమివేయుటకు వస్తున్నారు. కాబట్టి రష్యను సేనలతో మీరు కూడా చేరి శత్రువు నెదిరించి పోరాడవలెను. ఇదివరలో ఒకప్పుడు రష్యాతో నార్వే ప్రభుత్వం ఒక ఒడంబడిక చేసికొనియున్నది. నార్వేదేశంలోనికి రష్యను సేనలు వచ్చి యుద్ధంచేయవలసిన అగత్యం కలిగినట్లయితే, నార్వేలోనికి రష్యను సేనలు వచ్చి యుద్ధంచేయుటకు నార్వేప్రజలు సంతోషించునని, రష్యన్ సేనలకు నార్వేప్రభుత్వం సహాయము చేయుననియు ఆ ఒడంబడికలో వ్రాసి యిచ్చితిమి. నార్వేలోనికి వచ్చెడి రష్యను సేనలు మనమిత్రరాజ్య సేనలు యుద్ధం ముగిసినతోడనే నార్వేప్రభుత్వం తిరిగి స్వతంత్రంగా వ్యవహరించగలదు. రష్యాతో వ్రాసికోబడిన ఒడంబడికయందు అట్టి మరతు ఉన్నది. మన నార్వేదేశానికి శత్రుబాధనిమోచనం కలుగుచున్నందుకు నేను ఆనందిస్తున్నాను. రష్యనులకు నార్వేప్రజలందరును సహాయము చేయవలెనని యిందుమూలంగా హెచ్చరిస్తున్నాను."

మాస్కోలో స్టాలిన్, చర్చిల్, మాలటావ్ ఈడెన్‌ల సమావేశమైనపుడు తీసిన రేడియో చిత్రం.

గ్రీసుప్రధానితో యీడెను సమావేశం

ఏథెన్సు, అక్టోబరు 26: గ్రీసు ముఖ్యపట్టణమైన ఏథెన్సునగరంలో గ్రీసుప్రధాన మంత్రియైన పాపాన్‌డ్రూగారితో నిన్న బ్రిటిషు విదేశాంగమంత్రియగు యీడెనుగారు కలిసికొని మాట్లాడిరి. అచటికి మధ్యధరాసముద్రంలోని బ్రిటిషు నౌకాదళాధిపతి యగు అడ్మిరలు కన్నింగుహాం గారును, మధ్య ప్రాచ్యంలోని బ్రిటిషు సేనాధిపతియగు సర్ హెన్రీ మెయిట్లాండు విల్సనుగారును విచ్చేసిరి.

మధ్యప్రాచ్యంలోని బ్రిటిషు ప్రతినిధియగు మోయినీ ప్రభువుకూడా అచటకు విచ్చేసెను.

మహాత్మునితో ఆనేగారి సంభాషణలు

వార్ధా, అక్టోబరు 26: యం. యస్. ఆనే గార్లు నిన్నటిదినం ఇచ్చటకువచ్చి సిలోనులోని భారతీయుల సమస్యనుగూర్చి గాంధి మహాత్ముతో అరగంటకాలం మాట్లాడిరి. నేటిదినం ఉదయం వీరు నాగపూరు వెళ్లిరి.

డా॥ సయ్యద్ మహ్మద్

డా॥ మహ్మద్‌గారు మహాత్మునితో ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గూర్చి, మత సమస్యను గూర్చి చాలాసేపు చర్చించారు. వల్లు కొంచెం కుదుటబడ్డాక మహమ్మద్‌గారు మత సామరస్యానికై కృషి చేస్తారు. జిన్నాగారు కోరినరీతిన పాకిస్తాన్ కూడదని డా॥ మహ్మద్‌గారి అభిప్రాయం.

నార్వేలో రష్యన్ విజయం

తూ. ప్రష్యాలో సోవియట్ పురోగమనం

లండను, అక్టోబరు 26: ఫిన్లాండుదేశ సరిహద్దులలోనుండి రష్యనుసేనలు నార్వే రాజ్యాలలోనికి చొచ్చుకొని పోతున్నవి. జర్మనుసేనలు నార్వే సరిహద్దులను దాటిపారిపోకూడుంటే కాలేయను యుద్ధరంగంలోని రష్యనుసేనలు ఆ జర్మనుసేనలను వెంటాడి తరుముచున్నవి. అది ఉత్తర ధృవప్రాంత మగుటవల్ల చలి అపరిమితముగా ఉన్నప్పటికీ, అటువంటి దుష్కర పరిస్థితులలోకూడా రష్యన్లు ముందుజ వేయుచునే యున్నారు. బారెట్సు సముద్రతీర ప్రాంతములో కిర్కెనీస్ అనే రేవుపట్టణమును రష్యనుసేనలు ఆక్రమించి యింకా ముందుకు పోతున్నవి. జర్మనులు అచటినుండి పారిపోతూ తమ సరకుల ఉగ్రాణములకు నిప్పంటించుచున్నారు. కాని రష్యనులు వేవేగంగా పురోగమించి తగులబడుచున్న సరకుల కొలీలు ధ్వంసకాకమునుపే మంటలు ఆర్పి ఆ కొలీలను ఆక్రమించుకొనుచున్నారు.

కిర్కెనీస్ రేవు చాలాకాలం జర్మనుల వశమందు ఉంది. అక్కడ జర్మనులు విమానాశ్రయం ఏర్పాటుచేసికొని, ఉత్తర ధృవమీదుగా అమెరికా ఇంగ్లండుల నుంచి రష్యాలోని మూర్మాన్‌స్కు రేవుకు ప్రయాణమై పోతూవుండిన మిత్రనావల ముఠాలమీద జర్మను విమానదాడి సాగించి ఆ మిత్ర నావలను ధ్వంసం చేస్తూఉండేవారు. మిత్రనావల ముఠాలు రష్యాకు ఉత్తర ధృవప్రాంత సముద్రంమీదుగా సరకులను చేర్చుకుందుటకై కిర్కెనీస్ రేవుద్వారా జర్మను బాంబు విమానాలు కాచుకొని ఉండేవి. ఇచట జర్మను లాప్‌లాండు సైన్యానికి విశేషంగా అనేక సరకులు సమకూర్చబడియుండెను. ఆ సరకుల ఉగ్రాణములన్నీ యిప్పుడు రష్యనుసేనలవశమైనాయి.

(2-వ పేజీ చూడుడు)

జపానుపై విమానదాడి

వాషింగటను, అక్టోబరు 25: జపాను చెంతనున్న క్యూషూదీవిలో ఓయూరా అనే పట్టణం మీదకు అమెరికను భారీబాంబు విమానాలు చైనాలోని ఒక విమానాశ్రయంనుంచి బయలుదేరి పట్టపగలు బాంబులు వేసివచ్చెను. ఓయూరాపట్టణంలో విమానాలు నిర్మించే ఫ్యాక్టరీకాదు ఈ ఫ్యాక్టరీ మీదనే బాంబులు వేయబడెను.

టిల్బర్గ్ పరిసరాల్లో మిత్రసేన

హాలెండులో శత్రుసేనలవెనుకంజ

లండన్, అక్టోబరు 26: హాలెండులోని వివిధ రంగాలలో జర్మన్ సేనల ప్రతిఘటన క్షీణించి పోతున్నదనీ, జర్మనుల మొత్తం మీద తిరోగమనం సాగిస్తున్నారనీ రాయిటర్ ప్రత్యేక విలేఖరి టెల్జియనుంచి వ్రాస్తున్నాడు. హెర్టొ జెన్‌బాష్‌లో మిగతా భాగాన్ని రక్షించుకోడానికి మాత్రం నాజీసేనలు ఇప్పటికీ భీకర పోరాటాన్నే సాగిస్తున్నవి. ఇప్పటికి ఈ పట్టణంలో మూడువంతులు మిత్రవశమైంది.

స్కాటిష్ సేనలు టిల్బర్గ్‌కు తూర్పు దక్షిణ దిశల నుంచి ఒకమైలు దూరంలో వున్నది. ఇక్కడ జర్మన్ ప్రతిఘటన ఏమంత ఎన్నదగినంతగా లేదు.

లియెపాల్డ్ కాల్వ ప్రాంతంలో కెనడియనులు వాట్లర్లు వంకకు పురోగమించారు. గ్రోడేపట్టడాన్ని పక్కవాటుగా తప్పుకుపోయారు. ఉస్ట్‌బర్గుచుట్టూ భీకరయుద్ధం సాగుతున్నది.

బ్రెస్కెన్స్ యుద్ధం ముగింపువశకు వస్తున్నది. రెండుదుకు దక్షిణం జర్మనులు భూతలమార్గాలను బంధించివేయగలిగారు.

టిల్బర్గు ప్రాంతం నుంచి జర్మనులు నిష్క్రమిస్తున్నట్లు కనిపిస్తున్నది. టిల్బర్గు తూర్పు పరిసరాలలోకి బ్రిటిషు సేనలు చేరినవి. టిల్బర్గు, వూట్ రస్తాను మూడు చోట్ల మిత్రసేన దాటింది. టిల్బర్గుపై చక్రబంధవ్యూహాన్ని మిత్రసేనలు పన్నుతున్నవి.

బెల్జియంలో దక్షిణభాగంలో మిత్రసేనలు దిగినవని జర్మను ప్రకటన.

వాల్చరన్ దీవి దక్షిణ తీరంపై దిగడానికి మిత్రసేన యత్నిస్తున్నదని జర్మన్ వార్తాసంస్థ ప్రకటన.

(2-వ పేజీ చూడుడు)

రైలుపట్టాలను తొలగించుట, తంతితీగెలను తెంచుట

అసహాయోద్యమవిధానంలో ఒకభాగంగవుండవచ్చునా?

ప్రభుత్వ ఆరోపణలకు మష్రూవాలగారు నిర్బంధమునుండి వ్రాసినలేఖ

వార్ధా, అక్టోబరు 26: సేవాగ్రామ ఆశ్రమవాసియు, గాంధిమహాత్ముని అనుచరులలో నొకరును, ఇటీవలనే కారాగృహమునుండి అనారోగ్య కారణంవల్ల విడుదలయైవచ్చిన కె. జి. మష్రూవాలాగారు ఈ క్రింది ప్రకటన గావించిరి:

ఆగస్టు అల్లరులు కాంగ్రెసు జాతి అని ప్రభుత్వమువారు ప్రకటించిన గ్రంథంలో, నేను 1942 సం॥ ఆగస్టు 23 వ తేదీన హరిజన పత్రికలో ప్రకటించిన వ్యాసంలోని కొన్ని భాగాలదాహరింపబడినవి తంతితీగెలను తెంచుట, రైలుపట్టాలను తొలగించుట, బ్రిడ్జీలను ధ్వంసమొనర్చుట, ఇతర విధముల రాకపోకల సౌకర్యాలను అధ్వంతరం కలుగజేయుట అహింసాయుతమగు కార్యక్రమంలో ఒక భాగంగ పరిగణింపవచ్చునని నా వ్యక్తిగతాభిప్రాయాన్ని నేను ఆ వ్యాసంలో తెలిపియుంటిని. ప్రభుత్వంవారు యీ గ్రంథంలో ఈ వ్యాసభాగాలనుదాహరించి యీ భావములన్ని యీ గాంధిగారి వేని వ్యాఖ్యానంగా వింపబడెను. గాంధిమహాత్ముడు తన ప్రత్యుత్తరంలో ఈ విషయాన్ని గురించి ప్రస్తావించి, నిజంగ ఈ పనులు అహింసాయుతమగు కార్యక్రమంలో చేర్చవచ్చుననియు కాని ఉద్రేకపూరితులను ప్రజలకు ఇట్టి కార్యక్రమాన్ని సూచించడం తనకార్యముకాదనియు, కావున మష్రూవాలగారి సద్భావాన్ని శంకింప వీలులేకున్నను వారు పొరపాటు పడిరని మాత్రము చెప్పవచ్చుననిరి.

2 వ పేజీ చూడుడు

యుద్ధానంతర భారతదేశ అభివృద్ధి

కేంద్రప్రభుత్వంవారి వెయ్యికోట్ల రూ. లస్కీము

న్యూఢిల్లీ, అక్టోబరు 26: యుద్ధానంతర అభివృద్ధి కార్యములకుగాను ఒకవేయి కోట్ల రూపాయల నందజేయ ఇండియా ప్రభుత్వమువారు సంకల్పించుచున్నట్లు తెలియుచున్నది. యుద్ధానంతరము ఈ మొత్తములో సగభాగము రాష్ట్రములకు అందజేయబడును. రాబడిపన్ను పంపకము విషయమున ఒసంగబడిన నేమియాక్ ఎవార్డు నాధారము చేసికొని దాని నొసంగెదరని తలపడవచ్చును. తక్కిన 500 కోట్ల రూపాయలను ఇండియాప్రభుత్వమువారు తాము స్వయముగా తలపెట్టిన అభివృద్ధి కార్యములకై వినియోగించెదరు. అనగా రైల్వేలు, సివిల్ పైమానిక యానము, ఫెడరల్ రోడ్లు మున్నగువానికిని, రాష్ట్రములకు గ్రాంట్లిచ్చుటకును వారి మొత్తము నుపయోగించెదరు. స్వ. వి.



మీరు కొండలకు వెళ్లలేకపోతే...

దానికిబదులు

వింకోలా

మీకు మంచి ఆరోగ్యదాయకంగా వుంటుంది. అది చిటమినులు కలిసిన ఆదర్శప్రాయమగు టానిక్కు.

SPW

STANDARD PHARMACEUTICAL WORKS LTD.
CALCUTTA

మద్రాసుకు డిపో మేనేజరు: వి. పి. శివంగారు,
114, నైనియప్పనాయక్ వీధి: పి. టి., మదరాసు.

భారతదేశములోని బ్యాంకులలో "మహామేరువు"

భారత్ బ్యాంకు లిమిటెడ్,

హెడ్ ఫీసు: ఢిల్లీ.

చేర్మన్: సేత్. రామకృష్ణ దాల్మియా.

30 సెప్టెంబరు 1944 సంవత్సరముతో

అంతమైన అర్ధసంవత్సరములో పొందిన

అద్భుత ఫలితములు

వ్యాపార మూలధనము 22 కోట్లు

గత 6 నెలలలో లాభములు 8 లక్షలు పైగా

దేశమంతటను వ్యాపించియుండిన

200 ఆఫీసులలోను

అధునాతనమైన అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారముచేయబడును.

శాంతిప్రసాద్ జైన్
అనరరీ మేనేజింగు డైరెక్టర్

రాజేంద్రకుమార్ జైన్
డిప్యూటీ మేనేజింగు డైరెక్టర్

దేశసేవచేయుచున్న దేశీయ సంస్థ

ఇండస్ట్రియల్ సప్లయిస్

సంతుసపేట - బెంగుళూరు సిటీ.

జాబితా :—

స్టీలు, ఇనుకలు, పారిశ్రామిక న్యూమాటిక్ పనులకు కావలసిన రసాయనములు. ఎలెక్ట్రిక్ మోటార్లు పరికరములు. యిండస్ట్రియల్ ఆయిల్సు, గ్రీసు, మోటార్ & జనరేటర్ ఆయిల్సు, గ్రీసు, వాటర్ ప్రూఫు సుడ్డ, టార్పాలిన్సు, మెషినరీ, మెషిన్ పనిముట్లు. తోలు, బూట్సు, కాన్వాసు బెల్టింగులు. వర్కు షాపు సామానులు. గ్లాసు సీసాలు. బుడ్లు అన్ని పరిశ్రమలకు కుడి వస్తువులు.

వివరములకు వ్రాసి తెలుసుకొనుడు.

వేలము నోటీసు

ఫారెస్టు డిపార్టుమెంటు-బస్తర్ స్టేటు

బస్తర్ స్టేటు దక్షిణ భాగములోని కూపులు, చెట్లు, డిపార్టుమెంటు ద్వారా పనిచేయించబడిన కలపయున్న 20-11-44 తేదీని బస్తర్ స్టేటులోని కుంటగ్రామములో పగలు ఒంటిఘంటకు ఏలం వేయబడును. ఈ విషయమై వివరములు కావలసియున్నచో క్రింది అడ్రసువారికి వ్రాసిన తెలియగలవు.

చీఫ్ ఫారెస్టు ఆఫీసరు,
బస్తర్ స్టేటు (పోస్టు జగ్దల్‌పూర్)

నోటీసులు

బెజవాడ సబు కోర్టులో
S. C. 10/1944
వాది:-పాలకుర్తి రంగారావు,
V.

ప్రతివాదులు:-1. పట్టాస్వామి కృష్ణమూర్తి, 2. గెల్లా కాంతారావు, 3. జేతపూడి నరసాయిరావు.

వాది ప్రతివాదులుపై రు 431-6-0 లకు దావాలుచేసిన పైప్రోనోటు దావా ప్రతివాదులకు నోటీసు నిమిత్తం 30-10-44 వాయిదా అయియున్నది. ఆ తేదీన ప్రతివాదులు హాజరు కానియడల వారి పరోక్షములో దావా విచారణ కొనబడును.

బెజవాడ, 16-10-44. } నంబూరి శ్రీహరిరావు, వాది అడ్వకేటు.

కాజ శీతయ్య, తల్లం సత్యనారాయణ & కో బెజవాడ.

పైపేరుతో బెజవాడలో జరుగుచున్న వ్యాపారమును ది 19-6-44 నం॥ తేదీతో ఆపివేసినాము. సదరు కంపెనీవారి లోకులకు యివ్వవలసిన బాకీలు యిచ్చుటకు పైకమున, బెజవాడలోని శ్రీ కొంకిమళ్ల విశ్వనాథం గారివద్ద డిపాజిట్ వుంచినాము. గాన ది 30-10-44 నం॥ తేదీలోగా బాకీదార్లు వచ్చి లెక్కలు చూచుకొని పయికము తీసుకోవలెను. అలాగడువులోగా రానివారి బాకీలు మమ్ములను బాధింపజాలవని యిందుమూలముగా తెలియజేయడమయినది.

కాజ శీతయ్య, తల్లం సత్యనారాయణ & కంపెనీ, బెజవాడ.

ఇందుమూలకముగా యావన్మంది జనులకు తెలియజేయుచు మే మనగా:— బద్వేలుతాలూకా పొరుమామిళ్ల గ్రామములో బలిజకోటలో నుండే చీదిరి లక్ష్మక్క భర్త నారయ్యయున్నూ, సదరు గ్రామములో వుండే మా కక్షిదారులయిన 1 చీదిరి రోశన్న తండ్రి వెంకటకొండయ్యయున్నూ, 2 చీదిరి వెంకటయ్య, 3 చీదిరి చిన్నవెంకటయ్య, 4 చీదిరి శిద్దయ్య యీ ముగ్గురి తండ్రి చిన్నయ్యయున్నూ మరివొక అబ్బయ్యయున్నూ విభక్త సోదరులుగా నుండినారు. చీదిరి నారయ్య బద్వేలు తాలూకా దమ్మనపల్లె గ్రామం పొలములోని సుమారు రు 5000/-ల క్రయముచేయ 7 ఎకరములు తరి భూములున్నూ రు 100-0-0 లు క్రయముచేయు యింటినిన్ని రు 100-0-0 ల క్రయముచేయు ఒక వామిదొడ్డిన్ని సుమారు రు 1500/-ల క్రయముచేయు పశు పంచలోహాది చరాస్తినిన్ని విడచి చనిపోయినాడు. ఆయన లోకులకు ఏలాటి బాకీలు గాని యుండినది లేదు. ఆయన మరణానంతరము చీదిరి లక్ష్మక్క ఆయన ఆస్తిని మితభాగ్యత గలహింమా వితంతువై అనుభవించుచున్నది. ఆమెయొక్క పుత్రవారసులయిన మా కక్షిదార్లకు వారల తండ్రి సోదరుని ఆస్తి చెందకుండా చేయవలయుననే దురుద్దేశముతో 18-7-44 తేదిన తన సోదరి అల్లుడైన ముద్దంశెట్టి పీటయ్య పేర కొంత ఆస్తినిన్ని పొరుమామిళ్ల తులసి రామయ్య, బద్వేలు బొగ్గరపు సుబ్బమ్మగార్ల పేర కొంత ఆస్తినిన్ని నామకార్థముగానున్నూ చట్టవిరుద్ధముగ అవసరము లేకనే పత్రిగ్రహ్య దస్తావేజు వ్రాయించి యున్నారు. సదరు పరాధీనములు గాని యీకమిదట ఆమె చేయబోవు యితర పరాధీనములు గాని పైకనిన మా కక్షిదార్లను బాధించునని ఎల్లరకు తెలియజేయుటకు మా కక్షిదార్లు మాకు యిన్ స్ట్రక్షన్స్ యిచ్చి యున్నారు.

అనుముల గోపాలకృష్ణరావు, బి.ఏ. వకీలు, నందలూరు.

గంటల పంచాంగం

తారణ సం॥ కార్తిక శు॥ ద్వాదశి
1944 సం॥ అక్టోబరు 28 శనివారం
శు॥ ద్వా తె 3-16 పూర్వా రా 11-2 వేమం
వర్జ్యం ఉ 8-5 మ.
శు॥ త్రయో॥ అక్టోబరు 29 ఆదివారం
అ॥ త్ర రా 12 51 ఉభా రా 9-19
వర్జ్యం ఉ 7-57 ము 9-6 మ.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ కార్తిక శు॥ ద్వాదశి
శనివారము

ఫిలిపిన్ యుద్ధం

ఫిలిపిన్ దీవులపైన మిత్రబలాలు అడుగు బెట్టినవి. పసిఫిక్ సముద్ర యుద్ధంలో దీనిని ప్రధాన ఘట్టంగా ఎంచవచ్చు. అమోఘములు ఫిలిపిన్ దీవులను చొచ్చి లివచ్చి రెండు సంవత్సరాలు దాటింది. 'తిరిగి నేను ఫిలిపినులకు వచ్చితీరుతాను' అని నాడు పరాజితుడైన అమెరికను సేనాని మెకార్థర్ ఆస్ట్రేలియానుంచి శపథంచేశాడు. రెండేళ్లు గడచినతరవాత ఫిలిపిను గడ్డమైన కాలు మోపి జనరలు మెకార్థర్ తన శపథం చెల్లించుకున్నాడు

మెకార్థర్ ప్రతిజ్ఞాపాలనం వొక్కటే ముఖ్యవిషయం కాదు: ఫిలిపిను ఆక్రమణవల్ల అమెరికనులకు సిద్ధించగల ప్రయోజనాలు అంతకంటె ముఖ్యమైనవి అనేకం వున్నవి. ఫిలిపిను ద్వీపసమూహంలోని 'లెటి' దీవిపైన అమెరికను దళాలిప్పుడు దిగినవి. ఈ 'లెటి' దీవి ఫిలిపిను దీవులకు సరిగా నడిమధ్యనున్నది. ఈ దీవిని ఆక్రమించినట్టయితే ఫిలిపిను ద్వీప సమూహంలోని జపాను బలాలు రెండుగా చీలిపోగలవు. జపాను నిరోధక శక్తి కూడా క్షీణించి తీరుతుంది. ఫిలిపిను దీవులపైన అమెరికను లిదివరలో సాగించిన తీవ్రదాడులవల్ల ఈ దీవులలో జపాను విమానబలం చాలాభాగం నాశనమైంది. ఫిలిపిను ద్వీపాలకున్నూ జపాను, ఫార్మోసాలకున్నూ సంబంధం తెంపివేయబడింది. అసంఖ్యాకమైన ఫిలిపిను ద్వీపాలు సైతం దేనికది విడగొట్టబడ్డది. అమెరికనులు ఈ ప్రాంతంలో తమనౌకా, విమానబలాధిక్యతను స్థాపించుకోగలగటంచేతనే ఈ పని సాధ్యమైంది. ఫిలిపిను ఆక్రమణవల్ల జపానుకు జయించిన ఈస్టిండీసు, బోర్నియో మలయా, బర్మా వగైరా దేశాలతోడి సంబంధం తెగిపోతుంది. ఈ దేశాలనుంచి జపానుకు రావలసిన యుద్ధ సరఫరాలకు అంతరాయం ఏర్పడుతుంది. మిత్రులకు ఇదొక ముఖ్యప్రయోజనం.

ఫార్మోసా జపానుకు వైరతి దిశగా వెయ్యిమైళ్ల దూరంలో వున్నది. ఫార్మోసాకున్నూ, ఫిలిపిన్ ద్వీపసమూహానికి చెందిన లూజాన్ ద్వీపానికిన్నీ మధ్య 400 మైళ్లే. ఈ రెండు దేశాలలోను జపానువారు ప్రధానమైన నౌకా, విమాన కేంద్రాలను బలపరచుకున్నారు. జపాను దేశయొక్క ఆత్మరక్షణకు ఫిలిపిను, ఫార్మోసా లెంత ముఖ్యమైనవో ఇందువల్ల బోధపడగలదు. అదే కారణంగా, మిత్రబలాలీ రెండుదేశాలను లక్ష్యంగా పెట్టుకొని ఇటీవల వీటిపైన తీవ్రమైన దాడులను సాగించారు. ఈ దేశాలను మన చేతికిందికి తెచ్చుకోటంచేత, జపానుయొక్క దక్షిణ సముద్ర మార్గం యావత్తూ మిత్రుల స్వాధీనంలోకి రావటమే కాకుండా, మిత్రవిమానదాడులకు జపాను మరింత చేరువలోకి వస్తుంది. ఈ కారణాలన్నింటి చేతనూ జపాను ఫిలిపిను దీవుల సంరక్షణకు తీవ్రంగా పోరాడక తప్పదు. ఆదివి సోలమన్, మిడ్వే ద్వీప యుద్ధాలలోమాత్రం జపాను నౌకా, విమానబలాలు మిత్రబలాలను కొంత వరకు ఎదుర్కొన్నవి. అటుతరువాత జపాను నౌకాబలం తప్పుకొని తిరగబాచ్చిందేగాని, మిత్రులతో ఎక్కడనూ తలపడలేదు. కాని, మిత్రబలాలు ఫిలిపినుదీవులు ప్రవేశించడంతో జపాను నౌకాదళం ముగ్గులో కిరాకత్తిండికాదు. ప్రస్తుతం అమెరికా జపాను నౌకాదళాలకు పసిఫిక్‌లో ఇదివర కెన్నడూ జరగనట్టి అపూర్వమైన, ఘోర యుద్ధం జరుగుతున్నది. ఈ యుద్ధంలో ఇప్పటికి తెలిసినవార్తలను బట్టి జపాను తీవ్రమైన దెబ్బ తిన్నది. జపాను నౌకాబల పరిమితి సరిగా ఇతరులకు తెలియదు. ఐనప్పటికీ, అమెరికనులకువలె జపాను నౌకాదళానికి విమాన సంరక్షణ చాలినంత లేకపోవటంచేత మిత్రుల కంటె జపాను దెబ్బతినటం అసంభవంకాదు.

ఫిలిపిను యుద్ధంలో అమెరికావారికి మరొక అనుకూల్యం వున్నది. ఫిలిపిను ప్రజలు జపానుకంటె అమెరికాకు సుముఖులన్నమాట సుప్రసిద్ధం. మీదుమిక్కిలి, జపాను చేతుల్లోనుంచి విముక్తిచెందటంతోటే ఫిలిపిను ప్రజలకుసంపూర్ణ స్వాతంత్ర్యాన్ని అమెరికను ప్రభుత్వం వాగ్దానం చేసింది. ఫిలిపిను ప్రభుత్వాధ్యక్షుడు ఆస్మెనాగారు కూడా మెకార్థర్‌తో బాటు ఫిలిపిన్ ద్వీపాలు చేరుకొని, తన దేశస్థులకు స్వాతంత్ర్యసందేశం అందజేస్తున్నాడు. కాబట్టి, ఫిలిపిను ప్రజలు తమ దేశవిముక్తికై అమెరికను సైన్యాలకు తోడ్పడటం సహజం. ఫిలిపిను దీవుల విజయంతో జపాను యుద్ధం ముమ్మరం అవటమే కాకుండా, అచిరకాలంలో ముగియటానికి కూడా అవకాశం లేకపోలేదు.

ఆంధ్ర దేశానికి ప్రత్యేక మ్యూజియం

స్థాపనలో ఇండియాప్రభుత్వ సహకారం

సర్ విజయరామ రంగాగారి లేఖ

బెజవాడ, అక్టోబరు 27: ఆంధ్రదేశములో కేంద్రస్థానమున పురావస్తు ప్రదర్శనశాల నిర్మాణం విషయములో తోడ్పడ కేంద్రప్రభుత్వ మిదివరలో వాగ్దానము గావించియుండెననియు, బొంబాయి, కలకత్తా, మదరాసు మున్నగు ఇతర నగరములందున్న మ్యూజియములలోని ఆంధ్రులకు చెందినవస్తువుల నీ కేంద్రపురాతన వస్తుప్రదర్శనశాలకు మార్చుటకు కూడా ఇండియా ప్రభుత్వమువా రంగీకరించి యుండిరనీ కనుక వెంటనే బెజవాడయం దొక విశాలమగు ప్రదేశమును సంపాదించి మ్యూజియం నిర్మింప, ఆంధ్రులు పూనుకొనుట అవసరమనీ శ్రీ రంగాగారు ఆంధ్రమహాసభాధ్యక్షులు సర్ విజయరామరాజుగారికి ఒక లేఖను వ్రాసిరి. కేంద్రప్రభుత్వము మ్యూజియం పోషణకై కొంత గ్రాంటును కూడా ఏటా ఇవ్వ అంగీకరించి యున్నట్లు రంగాగారు లేఖలో తెలియపరచినారు.

నాగార్జునకొండ శిల్పములను అచటనుంచి మార్చు కార్యక్రమమును ప్రస్తుతం ఇండియా ప్రభుత్వమువారు విరమించుకొనినట్లు తెలియుచున్నది.

ఇటీవల ఈ శిల్పముల మార్పును గురించి ప్రకటితమైన వార్తలపై కేంద్రశాసనసభలో రంగాగారు కొన్ని ప్రశ్నలనడుగ నోటీసు ఇచ్చినట్లు కూడా తెలియుచున్నది. (ప్ర. వి.)

క్షామవిచారణ సంఘం

బెజవాడ కార్యక్రమం

బెజవాడ అక్టోబరు 26 : క్షామవిచారణసంఘంవారు ఇవాళ పుదుచుం ఇక్కడకు వచ్చారు. చెన్నరాష్ట్రంలో బెజవాడ మిగుల ప్రాంతంగా బరిగణింపబడటం చేత ధాన్య సేకరణం గ్రెయిన్ పర్చేసింగ్ ఆఫీసర్ల ద్వారా ఏవిధంగా జరుగుతూన్నదీ విచారణ సంఘంవారు తెలుసుకొనగోరారు. గ్రెయిన్ పర్చేసింగ్ ఆఫీసులో గతసాలవ మిల్లులద్వారానూ, రైతుల ద్వారానూ ఎంతధాన్యం సేకరించినదీ సరుకు వాణ్యం కట్టుపట్టైరా విషయాలు తనిఖీ ఎల్లా జరిపినదీ, అడిగారు. రైతులవద్ద ధాన్యం తీసుకున్నపుడు యెంత ధర నిర్ణయించిందీ గూడా కనుక్కున్నారు. తరువాత కమిటీవారు రెండు రైస్ మిల్లుల చూశారు.

తరువాత మ్యూజియంలో జిల్లా కలెక్టరు బంగారాగారినీ, జడ్జి కలెక్టరు బార్టన్ గారినీ, సివిల్ సప్లయిస్ డెప్టీ కమిషనరు కత్తాలింగంపిళ్లెగారినీ జిల్లాస్వయంపాయాధికారి నరసింహాచార్లుగారలనుండి సాక్ష్యం తీసుకున్నారు. పస్యాభివృద్ధి కార్యక్రమానికి కృష్ణా జిల్లాలో ఏమి చర్యలు కైకొనబడినవీ, విత్తులు, ఎరువుల విశేషాలనుగూర్చి నరసింహాచార్లుగారు వివరించారు. 100 కి 75 శాతంలు ఎకరాలపై మేలురకం విత్తులతో వ్యవసాయం జరిగిందన్నారు.

రేషనింగ్ షాపులు చూశారు

తరువాత విచారణసంఘంవారు ఒకటి రెండు రేషనింగ్ షాపుల చూశారు. కృష్ణా మండలంలోని మూడు మున్సిపల్ పట్టణాల్లోనూ రేషనింగ్ అమలుజరుపబడిందని విచారణసంఘంవారికి తెలుపబడింది.

కృష్ణాజిల్లా ఆహారసంఘ కార్యదర్శి శ్రీ అప్పయ్యశాస్త్రిగారు క్షామ నివారణ సంఘంవారి కొక విజ్ఞప్తిని సమర్పించారు.

నాగపూరు ప్రయాణం

దీపావళిపండుక్కు బొంబాయి వెళ్లిన క్షామ విచారణసంఘ సభ్యులు నానాపతి గారు నాగపూరులో వీరిని కలుసుకుంటారు.

విచారణ సంఘంవారు నిన్న రాత్రి గ్రాండ్ ట్రంకు ఎక్స్‌ప్రెసులో నాగపూరు వెళ్ళారు.

విశాఖజిల్లా అంతా రేషనింగు కావాలి

రంగాగారి అధ్యక్షతను రైతుల సభ

కాకినాడ, అక్టోబరు 27: ఉత్తర విశాఖజిల్లా రైతులు శ్రీయస్. జి. రంగాగారి అధ్యక్షతను సమావేశమై యీ జిల్లాలో తగినంత బియ్యం సప్లయి తెప్పించి పట్నములందు పల్లెలందుగూడ ప్రతిమనిషికి ప్రభుత్వోద్యోగులకు యితరులకు గూడ సరిసమానంగా దినమునకు 20 తులాలు కాక 60 తు. బియ్యం చేపను యివ్వవలెనని కోరుచు తీర్మానించిరి.

జిల్లా అంతటా రేషనింగు అమలు జరుపాలని, రుయితులకు సాలంతకు సరిపోయినంత ఉంచి మిగిలిన ధాన్యమే అధికారులు తీసుకోవాలనియు, ధాన్యం గరిసె రూ 215 చొప్పునను, బస్తా (164 పౌను) రూ 12½ చొప్పున, చోళ్లు, జొన్నలు గరిసె రూ 250 చొప్పునను నిర్ణయించ కోరి. పేదకుటుంబములకు రక్షిత యెయిసంగవలెననియు, జమీందారులలో ఇరిగేషను సీక్కములు తయారుచేయ ప్రత్యేక సిబ్బందిని నియమించాలనియు, పంటలు పోయినందున భూమిశిస్తు పూర్తిగ రిమిషను ఇవ్వవలెననియు కోరుచు తీర్మానించబడెను.

అ. భా. మోటారు యూనియన్స్ కాంగ్రెసు అధ్యక్షుడు

బందరు, అక్టోబరు 24: అఖిల భారత మోటారు యూనియన్స్ కాంగ్రెసు అధ్యక్షులు జనాబ్ షేకు హుస్సేన్ సాహెబుగారు దక్షిణ దేశపు పర్యటనములో నిన్నటి రోజున బందరుకు వచ్చిరి. స్థానికట్రాంసు పోర్టు ఆపరేటర్లు శ్రీ భోగరాజు వేంకటరత్నంపంతులుగారి అధ్యక్షతను సమావేశమై జనాబ్ హుస్సేన్ సాహెబుగార్కి వినతిపత్రము సమర్పించిరి. హుస్సేన్ సాహెబుగారు ఆపరేటర్లందరు రిజిష్టరు కంపెనీలక్రిందకు ఏర్పడి ఈ సంఘముల ద్వారా ఇండియా ప్రభుత్వమువారు దేశముయొక్క ట్రాంసుపోర్టు వ్యాపారములో 51% హక్కు కావలెనని కోరికను ప్రతిఘటించాలని హెచ్చరించిరి. అధ్యక్షులు ఆపరేటర్లు యిండియా ప్రభుత్వపు ఆశయములు విషయమై చర్చజేసి పిమ్మట అభినందనములతో సభముగిసెను.

సేవామందిరానికి విరాళము

హిందూపురములో సేవామందిరమువారు నడుపుచుండు ఖాదీ పనులకు శ్రీ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు శ్రీ రామనాథ గోయంకాగారు తమ కిచ్చిన విరాళమునుండి రెండువేల రూపాయలు విరాళమొసగిరి.

ఇండియాలో గోధుమ నిల్వలు

గ్రిగరి కమిటీ సిఫార్సులు : పార్లమెంటులో ప్రశ్నలు

లండన్, అక్టోబరు 26 : ముందువచ్చే ఇబ్బందుల తట్టుకోవటానికి ఏడాది లోపుగా ఇండియాలో 5 లక్షల టన్నుల గోధుమల రిజర్వు చేర్చియుంచాలని గ్రిగరి కమిటీవారు గావించిన సిఫార్సుల నేమి చేశారని ప్రశ్నింపగా భారత కార్యదర్శి ఎమెరీగారి రిప్లై చెప్పారు: ఇంకా అత్యవసరమైన అవసరాలు ఎన్నివున్నా అవన్నీ లక్ష్యంచెయ్యక, గత సాలన అక్టోబరునుంచి 8 లక్షల టన్నుల ఆహార పదార్థాల పంపటానికి నౌకలలో ఏర్పాటు చేశాం. ఈ సాలు ఆఖరుకి మరి 3 లక్షల టన్నులు పంపటానికి ఏర్పాట్లు జరిగినవి. యింకా అవసరం వుంటే వచ్చేసాల ఆలోచిస్తాం. దేశంలో కండేంకానీ, బయటనుంచి వచ్చేవిగాని రిజర్వుగావుంచాలో, దేశంలో పంచాలో నిశ్చయించుకోనే సాధకబాధకాలు భారత ప్రభుత్వానికే వదిలెయ్యటం న్యాయం. రిజర్వువుంచాలనే గ్రిగరీ కమిటీ సిఫార్సుల ప్రభుత్వమువా రామోదించలేదా? అని హార్నే (స్వతంత్ర)గా రడుగగా నౌకలలో చోటు వున్నంతవరకూ ఆమోదించారని ఎమెరీగా రన్నారు. పాలకు కనీసం 10 లక్షల టన్నులైనా వుండాలని గ్రిగరి నివేదిక చెప్పలేదు అని సోరెన్సన్‌గా రడుగగా గ్రిగరీ కమిటీ సిఫార్సుల తత్వము తాము తెలుగకపోలేదని ఎమెరీగా రన్నారు. మరి లోటుమాటో అని సోరెన్సన్‌గారు పృచ్ఛచేసిరి. పంపుదామనుకున్న 8 లక్షల టన్నులలోను ఇంతవర కెంతచేరిందని గ్రాహం హ్వయిట్‌గా రడుగగా చాలా భాగం చేరిందనే, సరియైన లెఖ్ఖలు ఇప్పుడు చెప్పలేమనీ, ఇంకా కొంతసరకు రవాణాలోను, కొంత బట్వాడాలోను, వున్నదనీ ఎమెరీగారు చెప్పారు.

ప్రభుత్వం లాకున్న పల్లెవాళ్ల బోట్లు

లండన్, అక్టోబరు 26: కామన్సులో వచ్చిన ప్రశ్నకు భారత కార్యదర్శి ఎమెరీ ఇల్లా చెప్పాడు: తూర్పు బెంగాల్‌లో జపానుదాడి భయ కారణంగా 26,000 బోట్లను ప్రభుత్వం వారు వశపరచుకున్నారు. అందు మూడోవంతు బోట్లు పల్లెవాళ్లకు ఇచ్చేసినవిగాని పనిచేస్తున్నవిగాని అయివున్నయి. మిలిటరీవాళ్ల సహాయంతో చాలాబోట్లు మరమ్మతులోమునిగి వున్నయి.

ఇండియన్ నర్సుల తర్ఫీదు

బ్రిటనులో ఇండియన్ నర్సులకు తర్ఫీదు నివ్వటానికి ప్రధానమైన తర్ఫీదు ఆస్పత్రులూ, నర్సింగ్ కౌన్సిలువారు అమోదించారని వార్డు కన్యకు ఎమెరీ సమాధానం చెప్పాడు.

రష్యాయుద్ధం

1 వ పేజి తరువాయి

తూర్పు ప్రస్యాలోనికి చొచ్చుకొని రష్యనుసేనలు ముందుకు పోవుచుండుట వల్ల కోనిస్బర్గునగరమును జర్మనులు త్యజించగా ఖాళీచేస్తున్నారు. చాలామంది జనం గుంపులుగుంపులుగా చేరి పోతూఉండగా రష్యను విమానాలు పైమానికులు చూచారు.

రుమేనియాలోని రుమేనియా పరగణాలోని ముకాసేవు అనే పట్టణమును రష్యను సేనలు ఆక్రమించాయని మార్షలు స్టాలిను ప్రకటించాడు. ఇది కార్పేతియను పర్వతప్రాంతములో మధ్యగా ఉంది. 30 వేలమంది జనులు నివసించే పట్టణమిది.

యుగోస్లేవియా రాజ్యాలలోని మార్షలు టిటోగారి సేనలు రష్యనుసేనలతో కలిసి జర్మనులను తరిమివేసి బాచకా ప్రాంతమును శత్రువిశేషమొనర్చెను. ఈ ప్రాంతం చాలా సారవంతమైనది. టిసానదికిన్నీ డాన్యూబునదికిన్నీ మధ్యగా యుగోస్లేవియాలోని యీశాన్య భాగంలో ఉన్నది. పశ్చిమ స్లేవియాలో జర్మనులకు బలమైన స్థావరంగా నుండిన పాబాకు అనే పట్టణాన్ని మార్షలు టిటో సేనలన్నూ రష్యనుసేనలున్నూ కలిసి ఆక్రమించాయి.

రష్యాసేనలు ట్రాన్సిల్వేనియాను శత్రునిశ్శేషమొనర్చి తూర్పువైపునుంచి హంగరీ రాజ్యంలోనికి ప్రవేశించాయి.

విస్తులానదికడ్డ రష్యను సేన మరొకసారి విజృంభించి వార్సా నగరంమీద మరొక దండయాత్ర సాగించేటట్లుగా వుంది

తూర్పు ప్రస్యాలో ప్రవేశించిన రష్యనుసేన ఇన్‌స్టెర్బర్గు కనుమగుండా మెమెలుకు యెదురుగా ముందుజపేస్తోంది.

తూర్పు ప్రస్యాలో మూడో పెద్ద నగరమైన గుంబిసెను అనే పట్టణాన్ని రక్షించుకొనుటకు జర్మనులు విశ్వప్రయత్నము చేస్తున్నారు.

ఇటీవల తూర్పు ప్రస్యాలో రష్యనుసేన ముందజపేసి జర్మనుసేనాధిపతియగు గోరింగుయొక్క వేటపక్షికారు మకాములను పట్టుకొనెను.

వి. కాశీపతిగారి అష్టావధానం

మదరాసు, అక్టోబరు 27: మదరాసు తెలుగు పరిషత్తువారి యాజమాన్యమున చ. ఆంధ్రమహాసభా భవనమున నిన్న సాయంకాలం శ్రీకవిసింహ బోకూరి కాశీపతిగారు అష్టావధానం జరిపిరి. సర్ వేపా రామేశంగారు అధ్యక్షత వహించిరి. బహుపఠకశోభితులను కాశీపతి పండితులు గద్వాల సంస్థానమున ఆస్థానకవులు. ఎంతకాలమునకో జరిగిన యిట్టి సభకు పలువురు ఉపాధ్యాయులు, పండితులు, విద్యార్థులు వచ్చియుండిరి. బోడువాకని, ఎం. రామానుజరావు నాయుడు, ఎస్. రామలింగశాస్త్రి, బుపని చంద్రశేఖరరావు, ఆర్మగంపిల్లె, ఎ. రాఘవరావు గార్లు మున్నగువారు ప్రశ్నలువేయుచు, సమస్యలిచ్చు పాల్గొనిరి. పి. రాజమన్నారు, వి. గోవిందరాజులవారి గార్లుమాడ సభలో పాల్గొనిరి. పరిషత్తువారు ఆరుకవితాప్రవీణ అను బిరుదును, రూ 116 లు అష్టావధానానికి ఒసంగిరి

మద్రాసుజిల్లా ఆంధ్ర మహాసభ

మద్రాసుజిల్లా ఆంధ్రమహాసభ యాజమాన్యన ప్రచారం సలుపుటకై ప్రత్యేకంగ ఒకనిధి స్థాపించబడినది. ఈ కార్యం సాగించుటకు శ్రీ రంగయ్యనాయుడు, జలగం సుబ్రహ్మణ్యం నాయుడు, పత్రి సాల వెంకట్రావు, డా॥ కె. వి. స్వామి, న్యాయపతి నారాయణమూర్తి, బి. యస్. శర్మగార్లు ఉపసంఘంగ నియమింపబడిరి.

బోడ్డు గుమాస్తాల జీతాలు

జిల్లాబోర్డులు, మునిసిపలు సంఘాలందు లోపరు డివిజను గుమాస్తాలు అప్పరు డివిజను గుమాస్తా పనులందు తాత్కాలికంగా నియమింపబడినపుడు అపని కెంత జీతం ఉండునో అజీతం విధిగా అక్టోబరు 1 నుండి యిచ్చితీరాలని ప్రభుత్వంవారు ఉత్తరవు చేసిరి.

బోయీల అరెస్టు

యర్రయ్య, మల్లయ్య అను యిరువురు బోయీలు 37 సవరనల బరువుగల బంగారు దిమ్మను విక్రయింప లాగా అనమానంపై చీనాబజారులో నిన్న అరెస్టు చేయబడిరి.

కీ॥ శే॥ మల్లాది సుబ్బారావుగారు

బెజవాడ, అక్టోబరు 26: బందరు వాస్తవ్యులైన మల్లాది సుబ్బారావుగారు నేడుదయము మరణించిరి. వీరు దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుగారికి సన్నిహితమిత్రులు. 50 ఏండ్ల క్రిందట బందరులో ప్రథమమున వదనశాలకాలు వేయుట కారంభించినవారిలో వీరొకరు వీరు శ్రీపాత్రను ధరించెడివారు అమోఘముగా నృత్యము చేసెడివారు. బెజవాడలో అడ్వకేటుగాఉన్న మల్లాది చంద్రశేఖరరావుగారు వీరి పెద్దకుమారుడు.

(స్వ. వి.)

ఫిలిప్పీన్స్ యుద్ధం

(1-వ పేజి తరువాయి)

లలో చాలాభాగం సింగపూర్ ఆశయం నుంచి వచ్చినవేనని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

మిత్రనౌకలకు ఏమాత్రం నష్టం సంభవించలేదనీ, తొగీ రేపు (27-వ తేదీన) శత్రునౌకలతో పోరాడటానికి తయారుగా వున్నవనీ న్యూయార్కు రేడియో ప్రకటన.

శత్రునౌకల పలాయనం ?

ఫిలిప్పీన్స్‌తీరంలో సోమవారంనాడు ప్రారంభమైన విమాన, నౌకాయుద్ధం బుధవారంకూడా సాగిందనీ, ప్రతి జపాన్ నౌకా దెబ్బతిని పలాయనం చిత్తగిస్తున్నదనీ ఈ పెరల్ హార్బర్‌నుంచి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వార్త.

లేటీదీవిలో మిత్రస్థావర విస్తరణ

లేటీ దీవిలో 10 వ, 24 వ అమెరికన్ పటాలాలు రెండూ కలిసికున్న కారణాల చేత మితసేనల సముద్రతీర స్థావరం 40 మైళ్ల వరకు విస్తరించిందని మేక్ ఆర్థర్ కార్యాలయ ప్రకటన. లేటీదీవి మూర్పు కోస్తాఅంతా మిత్రసేనల అధీనంలోకి వచ్చినట్లే బ్యూరోన్-డాగ్మోర్తస్తా వశపడింది. లేటీ సింధుశాఖలో థగపడి మిగిలివున్న జపాన్ నౌకలపై మిత్రవిమానాలు యెడతెపిలేకుండా దాడులు సాగిస్తున్నవి.

అమెరికన్ నౌకాయుద్ధపు సందర్భంలో యూ స్టెట్టు తమ నావికాదళాల సాహసాన్ని ప్రశంసిస్తూన్నా ఒక ప్రకటన చేశాడు.

పరమషిరో దీవిపై మిత్రవిమాన దాడి

న్యూగైల్ దీవులకు చెందిన పరమషిరో, మట్సూనా, షుమూషూ, దీన్నిలోటనౌలపై అమెరికన్ విమానాలు అక్టోబరు 23, 24-వ తేదీలలో దాడులు జరిపినవని నిమిట్జ్ కార్యాలయ ప్రకటన.

ట్రాంవే పనివాళ్లు

కార్పొరేషన్ తీర్మానం.

మద్రాసు, అక్టోబరు 27: మదరాసు కార్పొరేషను ప్రత్యేక సభలో నిన్న సాయంకాలం వి. వక్రయ్య చెట్టిగారు, ట్రాము కంపెనీ ఉద్యోగుల యిబ్బందులనూర్చి ప్రభుత్వంవారు విచారణచేసి తొలగింపనదు యోగ్యాటులు చేయగోరుచు తీర్మానం ప్రతిపాదించిరి. పనివారికి నిజంగా యిబ్బందులు కలవనియు, కంపెనీ యజమానులు కనికరించుకోవలసినదనియు ప్రభుత్వంవారు జోక్యం కలిగించుకోవాలిగాని, నిరాకరించకూడదని చెప్పిరి.

ట్రాముకంపెనీ యజమానులు నిర్వహించుచున్న యీకంపెనీలో పనివారికి వారే యిస్తున్న జీతాలేనా ట్రాము కంపెనీలో యివ్వవలెనని లేదనిరి. పనివారు సమ్మెకట్టినచో ప్రజలకు చాలకష్టాలు కలుగును గావున అంతవరకు రాకుండా ప్రభుత్వంవారు శ్రద్ధవహించాలని కోరిరి.

ఎం. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరుగారు ట్రాంకంపెనీ రూ 14 నుండి యీరోపియనులకు రూ 42000 జీతం, 2500 పనివారికి రూ 45000 జీతం యిస్తున్నారనియు, దీనికి 8 నుండి 10 వేల వరకు టికెట్లరాబడికలదనియు, అప్పటికి జీతాలు యిక్కువచేయకపోవడం న్యాయంగా లేదనియు చెప్పిరి. కె. వెంకటస్వామి నాయుడుగారు మరికొందరు ఉపన్యసించిన పిమ్మట తీర్మానం అంగీకరించబడెను.

ఉయరోగాస్పత్రికి దానం

ఉయరోగాస్పత్రి, పుళ్ల ఆస్పత్రి, పేదలకు యిండ్లుగ ఉపయోగించుటకు తన భవనములను విశేషంగా స్థలమును ఒక ధర్మదాత తనచేత బయటకెట్టరాదను షరతుపై కార్పొరేషనుకి దానంచేసెను. అతను నగరానికి పడమటి సరిహద్దులో నున్న కూనూరుమార్కెటు, దానిప్రక్కనున్న యిండ్లు రూ 1,85,000 ఖర్చుతో పేరొక భవనం కట్టించిని సరంజామాతో కూడా యిచ్చుటకును, 30 మంచాలు గల పుళ్ల ఆస్పత్రి రూపాయలు 40,000 లతో కట్టించి రూ 15,000 సరంజామాకు యిచ్చుటకును, రాయలు తియేటరు ఉన్న స్థలంలో కూలివారికి యిళ్లు కట్టుటకు రూ 50,000 యిచ్చుట కాతి డంగీకరించెను.

సభవారు కృతజ్ఞతతో అంగీకారి యింత గొప్ప దానం సంపాదించ గలిగినందుకు కమిషనరుని మేయరుని అభినందించిరి.

శ్రీ మద్ది వెంకటరంగయ్యగారు

మదరాసు, అక్టోబరు 27: తంజావూరు జెయిలులో డిటెన్యూగా ఉండి అనారోగ్యంతో బాధపడుతూ వుండిన శ్రీ మద్ది వెంకటరంగయ్యగారు ఈ నెల 24 వ తేదీని విడుదలచేయబడి మదరాసు వచ్చినారు. నేడు ఇక్కడినుంచి గుంటూరు వెళ్లుచున్నారు. శ్రీ వెంకట

శివాజీ
కుట్టుదారము

గట్టితనానికీ, నమ్మకంగా ఉండేందుకూ దిగుమతి అయ్యే రకాలలో దేనికీ తీసిపోదు.

ఇండియాలో తయారుచేయబడినది:

అక్టివ్రెడ్ కంపెనీ లిమిటెడ్,

బ్యాంక్ ఆఫ్ బరోడా బిల్డింగ్స్, అపోలోస్ట్రీట్, బొంబాయి.

స్టీమర్ మార్కు
తేయాకు కాఫీ

రుచియందును వాసన యందును శ్రేష్ఠమయినది.

అన్ని చోట్ల దొరకును.

INDIAN TEA & COFFEE CO.,
52, BUNDER STREET.
MADRAS. G. P. S.

కొత్త రకాలు! గ్రాస్త పోకడ!!
సవరను బంగారు - కావలసినట్లు పొట్టు చేయించుకొనుడి.

ఉంగరములు



ఇవి బంగారు నల్లుసేసిన కొత్త. లోపల తోపుపు కిడ్డిమీద బంగారు రేకు తొడుగబడి యుంది. కాబట్టి భద్రతకు ఎక్కువ గౌరవము.

మా వాతాదారులందరు మా టి.డి. యస్. గోల్డ్ మెటల్ నగలు కొన్ని సంవత్సరాలయినవి తరువాత వన్నె తగ్గుతుంది, అట్లు లేకుండా చేయబడిన దని వ్రాసిన లేబిలుకు మేము ఈ జీవిత కాల గ్యారంటీ రకాలను ప్రచారంలోకి పెట్టుచున్నాము.

ఉంగరము 1-కి కూ. 10-0-0.
బ. పి. బుట్టి కూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో.,
280, వాల్‌టాక్సరోడ్, పి. టి. మద్రాసు
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

నమ్మకముగా ఒకేమాదిరిని పనిచేయుటకు



హోల్ సేలు:—
ది జనరల్ యెలెక్ట్రికి కంపెనీ (ఇండియా) లిమిటెడ్.
మ్యాన్షన్ హౌస్, మౌంట్‌రోడ్, మద్రాసు.
మరియు, బెంగుళూరు, కోయంబత్తూరు, హైదరాబాదు.

స్వార్థు చేయుటకు & లైటుకు

మిలిటరీ సర్వీసులవల్ల సిలిండరు సప్లయిలకు అవసరములేదనుట బయారించుచున్నాము.

మంచి కాంతి! నాణ్యమైన రకం!! చౌక ధరలు!!!

ఇండియన్ "స్టార్లో" వజ్రములు
(రిజిస్టర్డు)

అన్ని సైజులలో	¼. 1. ½ & ¾	గ్రోసు	100	గ్రోసులకు	డ.	20/-
తగ్గింపు రేట్లు.	2½. 3. 4 & 5	..	100	..	..	15/-
	6. 7. 8. 9 & 10	..	100	..	..	13/-
	11 to 20	..	100	..	..	12/-

ఎస్. జే. సుబ్రహ్మణ్యశెట్టి,
జాయలర్, :: తిరుచునాపల్లి.

3-వ వారము

ఆబాలగోపాలము హర్షించిన చిత్రము

27-10-44 శుక్రవారమునుండి

సాగర్ లో

శుక్ర, శ, ఆదివారాలలో రోజూ 3 ఆటలు.
యితరరోజులలో 2 ఆటలు. సా॥ 6-15, రా॥ 9-30 గంటలకు.

మోతీలాల్, చార్లీ, చంద్రమోహన్, నర్గీస్

నటించిన

మెహబూబ్ ప్రొడక్షన్సువారి సంగీత హాస్యచిత్రము.

తఖ్‌దీర్

విభిన్న భావప్రవృత్తులుగల ఒక కుటుంబములోని బంధువుల అద్భుత కథానికము.

పాటలు ఆటలు గల వినోదమయ చిత్రము.

7-వ వారము

ఇంకను మద్రాసు ప్రజలకు తనివితీరలేదు.

★ స్టార్ టాకీస్ ★

27-10-44 శుక్రవారంనుండి

దేవికారాణి - జైరాజ్

సూరయ్య, ముంతాజ్ అలీ, నటించిన

బాంబే టాకీస్‌వారి సంగీత చిత్రము.

"హమారీ - బాత్"

హాస్యము, నాట్యము, సంగీతము, శృంగారం మొదలైన అన్నిరసములతో నిండియున్న చిత్రము.

సాటిలేని యీ చిత్రమును గురించి ఆబాలగోపాలము పొగడియున్నారు.

రోజూ 2 ఆటలు సా॥ 6-30, రా॥ 9-30 గంటలకు.
శని, ఆదివారాలు మధ్యాహ్నం 3-15 గంటలకు మ్యాటినీలు.

చేనేత పారిశ్రామికుల ఇబ్బందులు

ప్రభుత్వంపట్టకు రాయబారం

రాష్ట్రకార్యవర్గం తీర్మానాలు

నిడుబ్రోలు, అక్టో 24: చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ కార్యవర్గ సమావేశము నిన్న శ్రీ దామర్ల రమాకాంతరావుగారి అధ్యక్షతను జరిగింది. సభకు, సంఘ గౌరవాధ్యక్షులైన శ్రీ ఆచార్య రంగా గారు కూడ హాజరైరి. వివిధ జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులు 14 మంది హాజరైరి. ప్రత్యేక ఆహ్వానముమీద రాష్ట్రములో అన్ని ప్రాంతములనుండి 30 మంది చేనేతప్రముఖులు కూడా సమావేశమున కరుదెంచిరి.

సభలో యీ దిగువ తీర్మానములు చేయబడెను.

కేంద్రప్రభుత్వమువారు రాయబారము

యుద్ధానంతరము మిల్లువస్త్ర పరిశ్రమను విజృంభింపచేయుటకు ప్రణాళికలు స్థిరపరుపబడినవి. చేనేత పరిశ్రమ విషయములో ప్రభుత్వమువారింతవరకును యోచించకుండుట శోచనీయం. యుద్ధానంతరమున చేనేత పరిశ్రమ రక్షణకుగాను ప్రభుత్వమువారు పూనుకొనవలెను. భారత దేశ వినియోగమునకు కావలసిన మిల్లు బట్టను మితపరచవలెను. వ్యక్తుల చేతులందున్న మిల్లులను ప్రభుత్వమువారు స్వాధీనపరుచుకొని, చేనేత పారిశ్రామికులకు క్రమమైన వెలలకు నూలును అందించవలెను. అఖిలభారత చేనేత పరిశ్రమ బోర్డుపై యీ సంఘమువారి సూచనలను అనుసరించి నియమించవలెను. యింకా అనేక సమస్యలను గురించి కేంద్రప్రభుత్వమువారికి నివేదించుటకుగాను, ఆచార్య రంగా, దామర్ల రమాకాంతరావు, ప్రగడ కోటయ్య, ఇళ మర్తి వీరభద్రరావు, కాశీన బసవరాజు, ప్రెగడ బాలనాగు, భట్టా కుమారస్వామి గార్లతో కూడిన ఒక రాయబార వర్గమును నియమించిరి.

నూలుధరలు

ప్రభుత్వమువారు వెంటనే, సన్నరకం నూళ్లధరలను, తతిమా నూళ్లధరలను నత్తిధర నాధారముగా నిర్ణయించుచూ, చేనేత పరిశ్రమ కవసరమైన హెచ్చు సన్నరకము నూళ్లను సరఫరా చేయుటకు యేర్పాట్లు చేయవలెనని కోరుచూ తీర్మానించిరి.

నూలుపంపక విధానములలో యేర్పాటు చేయబడిన కోటా హోల్డరును, కర్ఫ్‌నైనిని తొలగించి, నూలుమీద వర్తకులకు ప్రత్యేకించిన నూటికి 15 రూపాయల లాభమును 10 రూపాయలకు తగ్గించవలెనని ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించిరి.

చేనేత వస్త్రోత్పత్తిదారులకు ప్రత్యేకించిన లాభార్జనాపద్ధతిని అమలుపరచడము నిలుపుదల చేసినందులకు రాష్ట్రీయ టెక్స్‌టైల్ కమీషనరుగారిని యీ సంఘమువారు అభినందిస్తున్నారు. చేనేత పరిశ్రమ యిటు మిల్లు పరిశ్రమపోటీలో పడకపై పోవుచుండగ చేనేత పరిశ్రమపై యెట్టి కంట్రోలు విధానమును అమలుపరచరాదని ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించిరి.

ఆంధ్రమహాసభవారు గత డిశంబరు 13 వ తేదిన మద్రాసు గవర్నరుగారికి సమర్పించిన విన్నపమునకు వారిచ్చిన సమాధానము మిక్కిలి అసంతృప్తికరముగా వున్నదనియు, ప్రభుత్వమువారు వెంటనే ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు పూనుకొనవలెననియు, ప్రభుత్వమువారిని కోరుచూ తీర్మానించిరి.

నూలు విక్రయ లైసెన్సులు

హెచ్చు వర్గములున్న అనేక చేనేత కేంద్రములలో నూలు లైసెన్సుదారులు లేకున్నందున అచ్చటి పారిశ్రామికులు నూలుకొరకు చాలదూరము వెళ్లవలసి వచ్చి, రాకపోకల, రవాణాసౌకర్యములు లేని యీ రోజులలో చాల యిబ్బందులు పడుచున్నందున అచ్చటి చేనేత సహకార సంఘములకుగాని, పారిశ్రామిక సంఘములు సూచించు వ్యక్తులకుగాని నూలు లైసెన్సులు యిప్పించవలెనని లేక్‌స్టైయిల్ కమీషనరుగారిని కోరుచూ తీర్మానించిరి.

(వ. వి.)

ఆంధ్రరాష్ట్ర దీక్షాదినం

అక్టోబరు 23 వ తేదీన తాడేపల్లిగూడెంలో శ్రీ క్రొవ్విడి వేణుగోపాలంగారి అధ్యక్షతనూ, ఎలమంచిలిలో దిగుమర్తి రామస్వామిగారి అధ్యక్షతనూ, మంచాళ్లలో కొప్పా శివస్వామిగారి అధ్యక్షతనూ, కొత్వలిలో కర్లపట్ల సింహాద్రి అప్పారావుగారి అధ్యక్షతనూ, పూజీడులో చిక్క సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతనూ, తుమ్మపూడిలో వావిల్ల పార్థసారథిగారి అధ్యక్షతనూ, కొణకంచిలో అనూరు రామగోపిందళవ్వగారి అధ్యక్షతనూ, పోతూరులో పోతూరి వెంకటరాజుగారి అధ్యక్షతనూ ఆంధ్రరాష్ట్ర దీక్షాదినం సందర్భమున సభలు జరుపబడి తిరుపతి తీర్మానం ఆమోదింపబడెనని మాదిరేళ్ళరులు వ్రాయుచున్నారు.

పాకిస్థాన్‌కు ప్రత్యామ్నాయాలు

అఖండ భారతమహాసభ ఆశయాలు

డాక్టర్ రాధాకుముదముకర్జీగారి ప్రకటన

నిర్మాణ కార్యక్రమము

సి. రాజగోపాలాచారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 26: "మన మందరమూ ఏకీభవించి దేశానికి అక్కరకు వచ్చే కార్యక్రమానికి తోడ్పడాలి-మనము ఎక్కువ మందిని ఏకముఖంగా పనిచేయుటకు తగిన అవకాశాలు కల్పించి ఆకర్షించాలి. బ్రిటిషు గవర్నమెంటువారు 1942 సం॥ మార్చినెల 11 తేదిని చేసిన ప్రకటనలో వారు చేసిన వాగ్దానమును వారు నెరవేర్చునట్లుగా సహాయపడి అదుగడుకు మనదేశంలోని అన్ని పక్షముల వారు ఏకీభవించాలి. దేశంలో యిప్పుడు బ్రిటిషువారు సాగిస్తున్న అత్యధికమైన పరిపాలన అంతులేకుండా యిట్లా సాగనివ్వకూడదు" అని సి. రాజగోపాలాచారిగారు కాంగ్రెసుబాధుల నందరినీ హెచ్చరిస్తూ ఒక ప్రకటన చేశారు.

వచ్చే శనివారంనాడు బొంబాయిలో 4 రాష్ట్రాల నాయకుల ఇష్టాగోష్టి సభ జరుగునని యీయు, అందుకు రాజగోపాలాచారి గారికి జరువాదములకు పంపవలెనని కోరుచు యస్. కే. పటేలుగారు ఒక తంతివార్తను రాజగోపాలాచారిగారికి పంపించారు. ఆ తంతివార్త వారికి అందిన పిమ్మట రాజగోపాలాచారిగారు యీ హెచ్చరికను యిలా ప్రకటించారు.

"అర్జెంటెన్సులమధ్య కాంగ్రెసు యిపుడు చిక్కుకొనియున్నది. ఇటువంటి చిక్కులలో తగులుకొని యున్నప్పటికి కాంగ్రెసు ఏదో విధంగా తలఎత్తుకుని పనిచేయవలెనని ప్రయత్నిస్తున్నది. కాబట్టి యిటువంటి సమయంలో అనవసరమైన వ్యాఖ్యానాలు ఆక్షేపణలు చేసి ఉన్న చిక్కులను మరింత హెచ్చుచేయవద్దు. కొంత నూతన నిర్మాణ కార్యక్రమమునకు పూనుకొని పనిచేసేటటువంటి కాంగ్రెసు వాదులందరు దేశంలోని యితరపార్టీల సహకారమును ఆకర్షించుటకు ప్రయత్నించాలి మన కార్యక్రమమును సంకుచితి మొనర్చుట ఆత్మనాశహేతువగును క్రమశిక్షణ కోసం అభిప్రాయ స్వాతంత్ర్యము వాక్ స్వాతంత్ర్యము నాకు లేకుండా కాంగ్రెసు సంస్థను నిరోధించినప్పుడు నేను అట్టి అభిప్రాయ స్వాతంత్ర్యమును కాపాడుటకై కాంగ్రెసు సభ్యత్వమునకు రాజీనామా నిచ్చియుంటిని. ఈ వాక్‌స్వాతంత్ర్యమును అభిప్రాయ స్వాతంత్ర్యమును నేనిప్పుడు కట్టుబట్టుచేయగల్గితిని కాబట్టి నాసహచరులకూడా యిదే సలహా యిస్తున్నాను. కేవలం పార్టీ నియమనిబంధనలను మాత్రమే సక్రమముగా కాపాడుచు ఎక్కువైన నిర్మాణ పద్ధతికాదు: ఇప్పుడు కాంగ్రెసు మహాసభ దేశమునకు లాభకరమైన ఒక కార్యక్రమమునకు పూనుకొనియున్నది. కాంగ్రెసు పార్టీలో చేరనటువంటి వారుకూడా యీ నిర్మాణ కార్యక్రమమునకు తోడ్పడవచ్చును. కాంగ్రెసేతరులు కాంగ్రెసువారుతో యీ నిర్మాణ కార్యక్రమంలో చేరి పని చేయకూడదని కాంగ్రెసు వాదులు ఆక్షేపించుట యుక్తం కాదు. కేవలము పార్టీ అభిమానంతో ప్రవర్తించినప్పుడే యితరులను తమతో కలిసి పనిచేయకుండా నిషేధించడం సంభవిస్తుంది. ప్రస్తుతం కాంగ్రెసుసంఘాలు వ్యవహరించటానికి అవకాశంలేదు. బ్రిటిషువారు కాంగ్రెస్ సహాయం లేకుండానే తను యుద్ధప్రయత్నమంతా సమాప్తి చేయదలచుకున్నారు. కాంగ్రెసుకున్నూ, యితర పార్టీలకున్నూ ప్రస్తుతం సంభవించ గల సంఘర్షణ ఏమిన్నీ లేదు యుద్ధ మయ్యేవరకు ఎన్నిక లేవీ జరుగవు. ఇప్పుడు కాంగ్రెసు దేశానికి చేసేసేవవల్ల భారతజాతికి యావత్తు సంబంధించిన సంస్థయీ కాంగ్రెస్ మహాసభయని ఋజువు కావాలి. ఇది ప్రత్యేకంగా ఒకపార్టీ కాదని ఋజువు చేయాలి. ఇతరపార్టీలతో యెటువంటి భేదాభిప్రాయము లున్నప్పటికీ స్వరాజ్యం సాధించడమే లక్ష్యముగాగల ప్రతిఘటనోద్యమమున్నూ మనకు తోడ్పడుటకు అగ్రహించని మనము స్వీకరించాలి. 1942 ఆగస్టు మాసంలో గాంధీజీ ఏమి చేయవలెనని ఉద్దేశించెనో, కాంగ్రెసు ఏమి సంకల్పించెనో సరిగా అర్థంచేసుకోకపోవడంవల్ల యితరులకు చాలామందికి దుర్భ్రమలు కొన్ని ఏర్పడ్డాయి. పొరబాటువల్ల ఏర్పడిన యీ దుర్భ్రమలకు తోడుగా మరికొన్ని పొరబాటు జరగకూడదు గాక. జేశ్రద్ధకలిగిన వారు ఏ పార్టీకి చెందినవారైనా సరే ప్రతిఘటనోద్యమానికి సహకరించుటకు సిద్ధముగా నున్నప్పుడు అట్టివారిని మనతో చేరి పనిచేయకుండా నిషేధించ కూడదు. ఆశాభంగము పొందిన జనులు అంతర్వివాదములను పెంపొందించుటకే సహజసిద్ధంగా ప్రయత్నిస్తూ ఉంటారు. ఇటువంటి అంతఃకలహాలు ప్రతిని దేశభక్తిమాత్రమే కలిగిన ప్రజా సేవకు లందరూ తుదముట్టించాలి.

లక్నో, అక్టోబరు 25: అఖండ భారత మహాసభ అధ్యక్షులు రాధాకుముద ముకర్జీగారి క్రింది ప్రకటన గావస్తున్నారు:

"సాంఘిక సమస్యా పరిష్కారం కోసమని దేశాన్ని విభజించే పద్ధతికి హిందూజాతీయ భారతవర్గాల ప్రతిఘటనను చెల్లడించడానికై ఈ సభ ఏర్పాటయింది ఈ సమస్యా పరిష్కారానికి ప్రాంతీయ విభజన పద్ధతైన సాధనం కానేకాదు. పైపెచ్చు, ఆతలపెట్టిన పాకిస్థాను రాష్ట్రాలలోని వివిధ సంఘాల వారిలోనూ పరస్పర విరోధాలు పెచ్చుపోవడానికే అది కారణమవుతుంది. జనాభాలో ఏదో ఒకవర్గం మెజారిటీగానూ, మిగిలినవి మైనారిటీలుగానూ తప్పనిసరిగా విభాగమౌతాయి రాష్ట్రం ప్రపంచంలో ఎక్కడా లేదు. ఇది అనివార్యం. దీనికోసమని దేశాన్ని ముక్కచెక్కలుచేయబూనడంలో న్యాయం లేదు. కాబట్టి భారతదేశంయొక్క అఖండత్వాన్ని చెడకుండా కాపాడడానికై ప్రజాభిప్రాయాన్ని గట్టిపరచడానికిన్ని, ఎన్ని అవాంతరాలు ముంచుకువచ్చినా ధైర్యంగా ఎదిరించడానికిన్ని, పాకిస్థాన్ యోచనను ప్రతిఘటిస్తూ ఆందోళన సాగించడానికిన్ని ఈ మహాసభ సంకల్పించుకొన్నది.

ప్రత్యామ్నాయాలు

పాకిస్థానుకు ప్రత్యామ్నాయాలనెన్నింటినో నేను నా అధ్యక్షోపన్యాసంలో సూచించాను. సాంఘికసమస్యా పరిష్కారానికి ఇతర పద్ధతులను ఎన్నో చూపించాను. రాష్ట్రీయ, ఫెడరల్ విషయాలను సక్రమంగానగర పంపిణీ చేసి, సంయుక్త విషయాలను సరిదిద్దుకొంటూ రాగలిగే ఒక ఫెడరల్ ప్రభుత్వ కేంద్రంకింద రాష్ట్రీయ స్వపరిపాలనను సాగిస్తూ, దానికి ఎంత గౌరవం ఇవ్వవచ్చునో అంతఅంత ఇచ్చి స్వయంగా నడిపించగలిగితే సాంఘికసమస్య బహుతేలికగా పరిష్కరించి పారవేయవచ్చు.

ఈ చిక్కునుంచి తప్పించుకొనే ఉపాయం ముస్లింలీగువారి ప్రతిపాదనలలోనే కొన్నిటిలో ఉన్నదని నా అభిప్రాయం. పాకిస్థాన్ రాష్ట్రాలనుంచి హిందూ మైనారిటీలను తరిమి పారవేయడం తమకు తరంకాదని తేలిపోయేసరికి లీగువారు పాకిస్థాన్ రాష్ట్రాలలోని హిందూమైనారిటీలకు సంపూర్ణ రక్షణ హక్కులు ఇస్తామని ఇచ్చుకొలకు దిగినారుకదా. అంతకంటె కొత్తకల్పనలేమీ లేకుండా ఉన్నపాశంగానే వుండి హిందూ మెజారిటీనుంచి తామే సంపూర్ణ రక్షణ హక్కులు తీసుకొని వారిచేతికిందనే నివ్వొచారంగా ఎందుకు ఉండిపోరాదు? తమను నమ్మమని వారికి చెప్పుతున్నారుకదా, తామే వారినినమ్మి ఎందుకుండరాదు? వృథాగా మాతృదేశ విచ్ఛేదనకు ఎందుకు పట్టుపట్టాలి?"

సిక్కుల ప్రశంస

కాంగ్రెసు ద్వారా హిందువులు గనుక పాకిస్థానకు ఒప్పుకొన్నట్లయితే తాము సిక్కిస్థానుకొరకు పోరాడి తీరుతామంటూ మాస్టరు తారాసింగు, ప్రొ. గంగాసింగుగార్లు సిక్కు వర్గంయొక్క దృఢాభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించిరి.

ఈ మహాసభవారు తలపెట్టిన కార్యక్రమ నిర్వహణభారం ఒక స్థాయిసంఘం వహిస్తుంది. అన్ని రాష్ట్రాలకూ, అన్ని పక్షాలకూ ఆ స్థాయిసంఘంలో ప్రాతినిధ్యం వుంటుంది. ఆ స్థాయిసంఘంలోని సభ్యుల పేర్లు త్వరలోనే ప్రకటింపబడును.

విరేచన బద్ధకం

ఉపేక్షచేయవద్దు
అట్లా చేస్తే

1. ఆలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆదరపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అని తీపిగానుండు చాకోలెట్ విరేచనకారి పిల్లలు

CASTOPHENE

C. 3

కుష్ఠు, బొల్లి వగైరా

మేహమునకు, సెగ, సవాయివ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిష్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

విఖ్యాతదర్శకుడు జయంత్‌దేశాయికళాసృష్టి

అసామాన్య జనాకర్షణకు అగ్రతాంబూలంపొందిన

చిత్రరాజము

చంద్రా ఆర్టు ప్రొడక్షన్సువారి

మనోరమ

పాత్రధారులు:
లీలాచిట్నిసు
ఈశ్వరలాల్
చార్లీ మొదలైనవారు

హైదరాబాదు సెలెక్టుటాకీసులో 26-10-44 నుండి.
బక్రీదు పండుగకు శ్రీ సరస్వతీ పిక్చర్ పాలెసు, బెజవాడ.
" శ్రీ మినర్వా టాకీస్, కాకినాడ.

గుడ్‌విన్ పిక్చరు కార్పరేషన్‌వారి విడుదల.

ఆనందమయంగా జీవించటానికీ, జీవితాన్ని ఆనందమయంగాచేయాలి

★ "శాల్మా" (హిందీ) ★

నేటినుండి 2-వ వారము

వెల్లింగ్టన్

ఫోన్: 23294. మద్రాసు.

త్వరలో విడుదల కానున్నది!



మానవహృదయ పరమోత్కృష్టతను తెలుపుటకు గొప్ప సందేశముతో

వి. శాంతారాం తయారు చేసిన మరియొక మహోజ్వల చిత్రరాజము.

రాజకమాల్సు అండ్ వి. శాంతారాం నటించిన:

భక్తమాలి

సహాయ నటీనటులు:—
మాస్టర్ కృష్ణారావు,
బేబి నలిని,
అమీర్ కర్నాటకి.

2-వ వారము - ప్రతివారినీ హర్షడోలికలనూపు చిత్రము

27—10—44 శుక్రవారమునుండి

సెలెక్టులో

శని, ఆదివారాలు రోజూ 3 ఆటలు

ఇతరరోజుల్లో 2 ఆటలు సా॥ 6-15, రా॥ 9-30 గంటలకు

ముజ్‌హర్ ఖాన్, స్వర్ణలత, ఉల్లాస్, యాకూబ్

నటించిన

ముజ్‌హర్ ఆర్టు ప్రొడక్షన్‌వారి సంగీతమయ చిత్రము

బారీ-బాత్

విజ్ఞానమే అధికారము. అవిద్య, అజ్ఞానములు సాంఘిక నైతిక జీవితమును పాడుచేస్తున్నవని ఉద్ఘోషించు సజీవాయకమైన చిత్రము.

సకుటుంబ పరివారముగా వచ్చి చూచి ఆనందించుడు.



పడిసెభారం, గొంతునొప్పితో సామాన్యదగ్గు ప్రారంభమవుతుంది. దానిని అశ్రద్ధచేసినచో కొమ్ముపడిసెము, ఉబ్బసము, చివరకు క్షయ, ఇటువంటి ప్రమాదకరమైన వ్యాధులలోకి దింపవచ్చును. అప్పటికప్పుడే దానికి చికిత్సచేసి నిర్మూలించిన ఒక జీవితం రక్షింపబడవచ్చును.

గ్లికొడిన్ టెర్ప్ వసాకా సామాన్య దగ్గుకు యోగ్యమైన ఔషధముగా డాక్టర్ల చేత ఎన్నబడి సిఫారసు చేయబడుచున్నది. దానిలోవున్న ప్రశస్తమైన మూలికలు దగ్గు మూలస్థానమును ప్రవేశించి అచ్చటి దోషమును తొలగించి దగ్గును పూర్తిగా నివారించు శక్తి గలవి.

ప్రమాదకరమైన వ్యాధి లక్షణములున్నప్పుడు మీ డాక్టరు సలహా తీసుకొండి.

గ్లికొడిన్ టెర్ప్ వసాకా
దగ్గును వుపశమించి, నివారించును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ, లిమిటెడ్, బరోడా

AL. 257—TL.

షైనింగ్ స్టార్ డైమెండ్సు (రిజిస్టర్డు)

తక్కువధర చూచి మట్టకను లాలు తీసి ఏమారి పోవద్దు.

ధరలు

స్టోన్సు ఒక్కొటికి	½, ¾	100 స్టోనులకు	రు.	30	0	0
పైజు	2½, 3	,,	,,	25	0	0
	4, 5	,,	,,	23	0	0
	6, 7	,,	,,	20	0	0
	8, 9, 10	,,	,,	17	0	0
	11 to 20	,,	,,	14	0	0

కే. అళగియ మనవాళన్ చెట్టి అండ్ కో.,
జూయలర్సు, తిరుచునాపల్లి ఎస్. ఐ.

సిమెంటు కంట్రోలు

న్యూఢిల్లీ, యిండియా గవర్నమెంటు; సప్లయి డిపార్టుమెంటు, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సప్లయి, (స్పెషల్ సెక్షన్) (1944 అక్టోబరు 16-వ తేదీ నెం. SS/70 (9)-IV నోటిఫికేషన్ చూడుడు) దిగువ యేర్పాటుకు మద్రాసులో అనరకీ రీజియనల్ సిమెంటు అప్రయిజరుగా శ్రీ హోమిజే దస్తూర్‌గారిని నియమించియున్నారు.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని జిల్లాలు.
సౌత్ ఆర్కాటు జిల్లా కలుపుకొని నార్తు ఆర్కాటు డిస్ట్రిక్టు.
అనరకీ రీజియనల్ సిమెంటు అప్రయిజరుగారి ఆఫీసు,
మద్రాసు, 199, హాంటుకోడునందు కలదు.

మరువకుడు
రాబిన్‌సన్స్
పేటెంటు బార్లీ

పొకా వ్యాపారము నిరాటంకముగా జరుగుట మొదలిడగనే ఈ నాణ్యమైన సరకు విరివిగా అందుబాటులోయుండును.

ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, G. T., Madras.

భారతపరిశ్రమలకు రక్షణ

యుద్ధం ముగిసినా కంట్రోలు వుంటుంది

పాలసీకమిటీలో ప్రభుత్వవిధానంగురించి సర్ దలాల్‌గారి ప్రకటన

బొంబాయి, అక్టోబరు 26: పరిశ్రమలను గురించిన పాలసీ కమిటీవారి ప్రథమ సమావేశం నేటివరకు ఇక్కడి రిజర్వ్ బ్యాంకు భవనంలో జరిగింది. భారత ప్రభుత్వంవారి ప్లానింగు అండ్ డెవలప్మెంటు శాఖకు సభ్యుడైన గౌ. సర్ అర్దేశీరు దలాలుగారు అధ్యక్షత వహించిరి. సరఫరా శాఖసభ్యుడు గౌ. సర్ ఎ. రామస్వామి ముదలియారుగారు, ఆర్థిక శాఖ సభ్యుడు గౌ. సర్ జెరిమీ రయిస్మనుగారు కూడా సభకు హాజరైరి.

ఈ సమావేశమందు పాల్గొన్న వారిలో సర్ పురుషోత్తమదాసు ఠాకూర్దాసు, కస్తూర్భాయిలాల్భాయి, వాల్చంద్‌హీరాచందు, జె. ఆర్. డి. తాతా, సర్ శ్రీరాం, జి. డి. బిర్లా, యస్. ఆర్. సర్కార్, దివాన్ బహదూరు రత్నసభాపతి ముదలియారు, ఆర్థిక సలహాదారు, వివిధ ప్రభుత్వశాఖల ప్రతినిధులు, రాష్ట్రీయ ప్రభుత్వ ప్రతినిధులు, స్వదేశసంస్థానాల ప్రతినిధులు కూడా ఉంటిరి.

దలాలుగారి ప్రారంభోపన్యాసం అయిన వెనుక పారిశ్రామికాభివృద్ధిలో తటస్థపడే అనేక సమస్యలను గురించి బహిరంగ చర్చ జరిగింది. కాపిటల్ వస్తువుల దిగుమతులు, ఆ దిగుమతుల కయ్యే ఖర్చు జకాతులు, ప్లానింగు పద్ధతిని గురించిన ప్రశ్నలు మొదలైనవి ముఖ్యంగా చర్చింపబడిన విషయాలు.

చర్చానంతరం దలాలుగారు మళ్లీ ప్రసంగిస్తూ సభ్యులు ప్రశ్నవేసిన యాపద్దు అంశాలకు యుక్తరీతిగా జవాబులు చెప్పారు.

దలాల్‌గారి ఉపన్యాసం

తరువాత దలాలుగారు అధ్యక్షపీఠం నుంచి ఇట్లా ప్రసంగించారు:

"కాపిటల్ సరుకులను సంపాదించే విషయంలో ఈ దేశంలోని పారిశ్రామికులకు సహాయం చేయడానికై యునైటెడ్ కింగ్డంలోనూ, అమెరికా సంయుక్తరాష్ట్రాలలోనూ, నీళ్లయితే ఇతరత్రాకూడా కొన్ని సదుపాయాలు ఏర్పాటుచేయవలెనని సంకల్పింపబడినది.

ప్రభుత్వంవారివద్ద తమ ఆర్డర్లు రిజిస్టరు చేసుకోకుండా మానినవారికి ప్రభుత్వంవారి నుంచి సహాయమేమీ లభించదు. అటువంటి సరుకులను ఈ దేశంలోకి దిగుమతి చేసుకోవడానికి కావలసిన దిగుమతి లైసెన్సులకు కూడ వారికి యోగ్యత ఉండదు.

యూరపు యుద్ధచరమాధ్యాయానికి వచ్చింది. యునైటెడ్ కింగ్డంలోనూ, అమెరికా సంయుక్తరాష్ట్రాలలోనూ ఉన్న పారిశ్రామిక నిర్మాణ సంపత్తి అంతా ఇకముందట క్రమంగా పౌరవాడిచితాల తయారుకే వినియోగింపబడుతుంది. పాడుపడిపోయిన దేశాలనుండియు, తతిమా మరికొన్ని దేశాలనుండియు కూడ ఆర్డర్లపైన ఆర్డర్లు శరపరంపరగా వచ్చిపడి ఆ ఉభయరాజ్యాల ఖాతాపుస్తకాలు నిమిషాల్లో నిండిపోయేటట్లు కనబడుతున్నది. కాబట్టి, అవస్య మనుభవింపవలసి అనే సూక్తి మరచిపోకుండా, భారతదేశంలోని పారిశ్రామికులు తమకు కావలసిన కాపిటల్ సరుకులకు సాధ్యమైనంతత్వరలోనే ఆర్డరు పెట్టుకోవడం మంచిది. ఈ సమస్యను గురించి భారతప్రభుత్వంవారు దీక్షగా ఆలోచిస్తున్నారు. ఈ విషయమై వారు త్వరలోనే ఒక ప్రకటనకూడా చేయనున్నారు. తయారీదార్లకు పంపుకొనే ఆర్డర్లన్నీ ప్రభుత్వంవారివద్ద రిజిస్టరు చేసుకొని తీరవలసి వుంటుంది.

కంట్రోలు

ప్లానింగు అనే మాటలోనే కంట్రోలూ, రేషనేషన్లూ అనేవి స్పష్టంగా దోయకమవుతున్నాయి. ప్లానింగు మూలకంగా పరిశ్రమాభివృద్ధి సాగించవలసినంతకాలమూ ఈ కంట్రోలు ఉండకతీరదు. ఈ అత్యవసర పరిస్థితి తీరిపోగానే ఈ కంట్రోలు స్థానాన్ని చట్టబద్ధమైన శాసనసాధనాలు ఆక్రమింపవలసివుంటుంది. అటువంటి శాసన సాధనాలలో ప్రభుత్వంవారి దివ్యచిత్తానికి ఉత్తమంగా తోస్తున్న సాధనం ఫ్యాక్టరీలను నిర్బంధ లైసెన్సు పద్ధతిమీద నడిపింపజేయడం.

పరిశ్రమల సంరక్షణకు ఇప్పుడున్న పద్ధతిలో మార్పులుచేసి వీలయినంత ధారాళదృష్టి చూపడానికి ప్రభుత్వంవారు యోచిస్తున్నారు. పరిశ్రమలకు రక్షణ ఇచ్చే విషయంలో ఇప్పుడున్న కొన్ని దుర్భర మరకులను తొలగించడానికి గూడ ఆలోచిస్తున్నారు. ఒక శాశ్వతమైన టారిఫ్‌సంఘాన్ని ఏర్పాటు చేయడానికి గూడ వారు తలపెట్టి వున్నారు.

వ్యక్తుల కృషి

పారిశ్రామికుడుగా నాశున్న అనుభవాన్నిబట్టి పైనేటు వ్యక్తుల ఉత్సాహోద్యమాలు ఈవిషయంలో ఇంకా చాలా ప్రధానపాత్ర వహించవలసి వున్నదని నేను గ్రహించవలిగాను. అయితే ఇంకొక్క సంగతి: ప్రభుత్వంవారుకూడ దేశము పారిశ్రామికాభివృద్ధి విషయంలో ఇతరులకంటే ఎక్కువశ్రద్ధ చూపవలసి యున్నదనేదికూడా గుర్తించియని చెప్పక తప్పదు. ఈ పారిశ్రామికాభివృద్ధి ఉద్యమంయొక్క ఉద్దేశ్యం దేశాన్ని సంపన్నతరం చేయడమేకాని సంపన్నులను సంపన్నతరులను చేయడం కాకూడదు."

భారతదేశమునకు ఆర్థిక స్వాతంత్ర్యము

ఇండియా ప్రభుత్వమునకు పత్రికల విజ్ఞప్తి

కలకత్తా, అక్టోబరు 29: భారతవాణిజ్యసంఘ కార్యవర్గమువారు ఇండియా ప్రభుత్వమువారికి లేఖవ్రాయుచు యిట్లు చెప్పుచున్నారు: అంతర్జాతీయ వాణిజ్యములో పరస్పర సహాయమునకై బ్రిటను అమెరికాతో గానీ మరొకనియుండిన ఒడంబడిక బ్రిటను "ఇంపీరియల్ ప్రిఫరెన్సు"ను రద్దుచేయుటకు కట్టుబడియుండలేదను పరతుకు లోబడియున్నదని కామన్సుసభలో డెప్యూటీ ప్రధాని ప్రకటించియుండెను. బ్రిటను తనవిదేశీయ వాణిజ్యమును రక్షించుకొనుటకు యుద్ధానంతరము ఇంపీరియల్ ప్రిఫరెన్సు విధానమును అవలంబించునెడల భారతదేశమునకు ఆర్థిక స్వాతంత్ర్యము యెంత ముఖ్యమో ఇండియా ప్రభుత్వమువారు మనమునం దిడుకొనవలెను. భారతదేశ విదేశీయ వాణిజ్యము బ్రిటను బలవంతముగా అమలు చేయువిధానముపైగాక, దేశావసరములపై ఆధారపడునట్లు ఇండియా ప్రభుత్వమువారు చూడవలెను. ఇందు నిమిత్తమై యేడవ సభ సమావేశపరుపబడిన యెడల పరిశ్రమలకు రక్షణమొసంగుపద్ధతి అంతర్జాతీయ స్వేచ్ఛావాణిజ్య విధానమునకు విరుద్ధముకాదను నై ఖరిని ప్రభుత్వమువారు అవలంబింపవలెను. భారతదేశ క్షేమలాభములకు తోడ్పడు దేశములవారితో వాణిజ్యజవంబడికలు చేసికొను స్వాతంత్ర్యము భారతదేశమునకు వుండవలెనని ప్రభుత్వమువారు పట్టుబట్టవలెను.

రాష్ట్ర రైతు సంఘాధ్యక్షుని రాయలసీమ సంచారం

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షులు శ్రీ గొట్రెపాటి వెంకటసుబ్బయ్యగారు నవంబరు 1 తేదీనుండి ఒకవారంరోజులు రాయలసీమ జిల్లాలలో సంచారంచేసి ఆహారపరిస్థితిని విచారించెదరని రాష్ట్ర సంఘ కార్యదర్శి వ్రాస్తున్నారు.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 27:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) గ్రాన్దరకం మెషిన్‌పప్పు డిలివరీ ఆఫీసువెం 61-8-0. 62-0-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్సుటాక్సుతో సహా 145-0-0 పెంకాయ నూనె 38 పౌను గం డబ్బా 1 కి 18-2-9 కొబ్బరికాయలు (సిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరదాచేరి 95-0-0; 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగంది 11 వ రకం 170-0-0

చక్కెర: కాన్పూరు 51-0-9 51-8-9 బంగారు, వెండి: నవరను 1 కి (చిల్లరధర) 44-6-0 పెట్లాబంగారు తులం 64-0-0. నీమవెండి తులము 100 కి (రెడి) 117-8-0 తులం వెండి 1 కి 1-4-0.

సేల్సుటాక్సు. ప్రత్యేకం

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 13-0-3. 40 నెం. బూడిదెరంగు (5 పౌ) 10-0-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-8-6. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 26-7-0. కాయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 13-1-3. 40 నెం. కామదేను (10 పౌ) 20-0-0. 40 నెం. ఇతరరకాలు (10 పౌ) 20-0-0. 60 నెం. కొత్తరి మొదటిరకం (5 పౌ) 19-8-6. 60 నెం కాట్సిస్ (5 పౌ) 19-8-6. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 26-7-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 35-1-0.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, అక్టోబరు 26:

న్యూయార్కు ప్రత్తి: డిశెంబరు 21.63 / 21.64 జనవరి 21.56 / 21.56 మార్చి 21.73 / 21.75 మే 21.75 / 21.76 జూలై 21.58 / 21.58 అక్టోబరు 20.82 / 20.82 డిసంబరు 20.62 / 20.67 జనవరి 20.50 / 20.50 మార్చి 20.42 / 20.47.

మిడ్లింగ్ హజరు	22.16
డిశెంబరు (గరిష్టధర)	21.74
(కనిష్టధర)	21.63

డిసంబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21.73
నిన్న ..	21.63
నేటి ముగింపు వెల	21.63
నిన్న ..	21.74

ప్రకటన

యప్పనపూడి వెంకటసుబ్బారావు

ఆండ్ దమ్మలపాటి వెంకట్రావు యేలూరు కాల్వ జాయంటు బోట్లు కంపెనీ తాలూకు యిన్‌కంటాక్సు లెక్కలు చెక్కింగు ది 23-10-44 తేదీని కొవ్వూరులో ఆఫీసరువారు వాయిదా వేసి వున్నారు. సదరు వాయిదాకు లెక్క బుక్కులు తీసుకొని పెద్ద ఆరాత్రి 1 గంట ప్యాళెంజరులో ఫరంగుమహాస్థానాగారు తీసుకుని వచ్చుటలో 42/43 సం॥ రం॥ తాలూకు సెం 1-2 ర్లు గల ఆవర్జాలు 2 న్నూ ఆ సం॥ రం॥ తాలూకు సాపు చిఠాలున్నూ 43/44 సం॥ రం॥ తా॥ సెం 1-2 ర్లు గల ఆవర్జాలు 2 న్నూ ఆ సం॥ రం॥ తా॥ సాపు చిఠాలున్నూ గల కట్టె గయిలులో మరచి తాడేపల్లిగూడెంస్టేషనులో దిగినారు. గనుక సదరు ఆవర్జా బుక్కులు వగయిరాలు కోసినవారు అందజేయుట గాని తెలియపర్చుటగాని చేయవలెను. అట్లుచేసినవారికి రు 50-0-0 బహుమాన మొసంగబడును.

ది 24-10-44. తాడేపల్లిగూడెం. } పర్నా బ్రహ్మయ్య మేనేజరు.

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)

చీట్లపేకలు గ్లేజుకార్డు గ్రోసు రు. 48/-
సుపీరియర్ ఆర్టుకార్డు రు. 84
వివరములకు:
Dnyan Sagar Litho Press, Bombay 4.

బహుమానము రు. 1,000.
మెనోలైఫ్ పిల్సు అనేకరోజులుగా నిలిచిపోయిన ఋతుస్రావమును ఒకేదినములో చక్కపరచును. వెల రూ. 5-8-0 మెన్సోలైఫ్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే చేకూర్చుశక్తిగలది వెల రు. 12-4-0 గ్యారంటీ: సాంబ: 2 నం॥ తాత్కాలికముగా గర్భనిరోధానికి గొప్ప ఔషధము. వెల రు. 5-4-0. నిరంతర గర్భనిరోధమునకు రు. 10-4. వీటివల్ల గుణములేదని నిరూపించువారికి రూ. 1000 బహుమానము.
KAVIRAJ L. SINGHA, (A.P.M.)
Gawalmandi, LAHORE, 3 (2-91)

బహిష్టు ఏకారణముచేతనైనా నరే 4, 5 మానములుగా నిలిచిపోయినచో "ఋతుప్రవర్తిని" వాడిన తప్పక 24 గం॥లో గుణము కన్పించును. చెడుపుచేయదు. ఖరీదు రు 2/8. సంతాన నిరోధమునకు "పర్వతి" శాశ్వితము రు. 3-0-0. తాత్కాలికము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.
Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore, Calcutta.
Stockists:- Appah & Co., Esplanade, Madras.



సబ్బులను తనిపెట్టుటకుపూర్వము ప్రజలు తాము స్నానముచేయునప్పుడు ప్రకృతియందలి సహజవస్తువులను ఉపయోగించుచుండిరి. వాటిలో ముఖ్యమైనది శీకాయి పొడి. కొందరు యిప్పటికీ శీకాయినే వాడెదరు. అయితే హమామునబ్బు బయల్పడినప్పటినుంచి పూర్వపద్ధతులు క్రమేణ మాయమై పోవుచున్నవి. ఈ హమామునబ్బులో పూర్వపువస్తువులలో నుండు శ్రేష్ఠగుణములుండుటయేకాక ఇప్పటినబ్బు నందుండవలసిన సువాసనయుతమైన సుడుగుయుండి మురికినంతటిని తీసివేయును.

HAMAM
హమాము
మీ స్నానమునకు గొప్ప సబ్బు.
A TATA PRODUCT
టాంకో సేల్సు డిపార్టుమెంటు, మద్రాసు - సికింద్రాబాదు.

లోకప్రసిద్ధిపొందిన
పి. వి. రాజన్ అండ్ కంపెనివారి
శ్రేష్ఠమైన మదరాసు నస్యం
R. S. సుగంధ ముక్కుపొడి.
అన్నిటిలో సాటిలేనిది. ధర వివరములకు వ్రాయుము.
తయారించేవారు } పి. వి. రాజన్ అండ్ కంపెని,
అర్కోణం Arkonam, N. A. Dt

ప్రయాణం కథ 3

బుకింగు ఆఫీసుదగ్గ కిటకిటలాడుతున్న జనసమూహాన్ని చూచి కృష్ణారావు ఆశ్చర్యపోతాడు. కాని, లోపలకు గెంటుకువెళ్ళి టిక్కట్లు తేవలసిందని సరళ అంటుంది.



కృష్ణారావు గుంపులోకి గెంటుకు పోతుండగా ఒక జేబుదొంగ అతని మనీపర్సును కొంగిలించి దానికి దుయత్నిస్తున్నాడు.



కృష్ణారావు ఎంత ప్రయత్నించినప్పటికీ టిక్కట్లు కొనలేక పోయాడు.



పాపం, కృష్ణారావుకు అదృష్టం లేదు. అంత జనసమూహంలో మనీపర్సు ఎవడు లాగికొనాడో తెలుసుకొనడం అతని తరంకాదు.

ప్రధానంగా అవసరమైన వస్తువులు నేడు మొదట వచ్చి తీరాలి.
అందుచేతనే ప్రయాణాలలో సుఖంలేదు.
అనవసర ప్రయాణాలను నిలిపి వెయ్యండి.

ఈ కుటుంబం సంగతి ఏమవుతుందో వచ్చే వారం కథలో చదవండి.

AAA 848TG